





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :141 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 24 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :141 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 24 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఛత్తీస్‌గఢ్ ఎన్ కౌంటర్లో మరో మావోయిస్టు కీలక నేత మృతి



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్ గరియాబాద్ ఎన్‌కౌంటర్‌లో మరో మావోయిస్టు కీలక నేత మృతి చెందారు. ఈ ఎన్ కౌంటర్లో చలపతి, దామోదర్, పాండు వంటి అగ్ర నాయకులు హతం కాగా.. మావోయిస్టు కీలక నేత చంద్రహాస్‌ను కూడా హతమార్చినట్లు పోలీసులు ప్రకటించారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌కు చెందిన ప్రమోద్ అలియాస్ చంద్రహాస్ చిన్నతనంలోనే ఇంటి నుండి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కమ్యూనిస్టు భావజాలంతో ఉన్న ప్రమోద్ మావోయిస్టుగా మారినట్లు పేర్కొన్నారు. ఈస్ట్ జోనల్ బ్యూరో ఇంఛార్జ్‌గా చంద్రహాస్ పని చేస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టు చంద్రహాస్‌పై రూ.20 లక్షల రివార్డు ప్రకటించారు. యాప్రాల్‌లో మావోయిస్టు

వివరాలు 2లో..

## కేంద్ర మంత్రి కావాలనే ఉద్దేశం లేదు..

# మరోసారి మోదీనే పీఎం

- వారసత్వం అనేది మిథ్య అన్న చంద్రబాబు
- అవకాశాలను అందిపుచ్చుకుంటేనే రాణించగలరని వ్యాఖ్య
- ఎవరైనా మోసం చేసి ఒకసారి మాత్రమే అధికారంలోకి రాగలరన్న బాబు
- జీవనోపాధి కోసం తాను రాజకీయాలపై ఆధారపడలేదన్న సీఎం
- అదానీ కాంట్రాక్టు వ్యవహారం యూఎస్ కోర్టులో పెండింగ్ లో ఉందన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:రాజకీయం, సినిమాలు, వ్యాపారం, కుటుంబం ఏదైనా సరే వారసత్వం అనేది మిథ్య అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నారా లోకేశ్ వారసత్వంపై దావోస్ లో ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చుట్టూ ఉన్న పరిస్థితుల వల్ల అవకాశాలు వస్తుంటాయని... వాటిని అందిపుచ్చుకుంటేనే రాణించగలరని చెప్పారు. జీవనోపాధి కోసం తాను రాజకీయాలపై ఆధారపడలేదని... అందుకే 33 ఏళ్ల క్రితమే కుటుంబ వ్యాపారాలను ప్రారంభించానని చంద్రబాబు చెప్పారు. బిజినెస్ అయితే లోకేశ్ కు తేలికైన పని అని... కానీ, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. లోకేశ్ రాజకీయాల్లోకి రావడంలో కుటుంబ వారసత్వం లేదని... ప్రజా సేవలో ఆయన తృప్తిగా ఉన్నారని చెప్పారు. వనరులను లూటీ చేసి డబ్బులు సంపాదించడం దేశాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని చంద్రబాబు అన్నారు. జగన్ మళ్లీ సీఎం అయితే ఏమిటనే ప్రశ్నకు బదులుగా... ఎవరైనే సరే మోసం చేసి ఒకసారి మాత్రమే అధికారంలోకి రాగలరని, ప్రతిసారి రాలేరని చెప్పారు. రాజకీయాలైనా, వ్యక్తిగత జీవితమైనా విలువలు ఉండాలని చెప్పారు. గుజరాత్ లో బీజేపీ వరుసగా ఐదోసారి అధికారంలోకి వచ్చిందని... దీంతో అక్కడ అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చంద్రబాబు అన్నారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యారని... నాలుగోసారి కూడా అవుతారని చెప్పారు. కేంద్ర మంత్రి కావాలనే ఉద్దేశం తనకు లేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అదానీ కాంట్రాక్టులపై ప్రశ్నకు సమాధానంగా... ఆ వ్యవహారం అమెరికా కోర్టులో పెండింగ్ లో ఉందని... కచ్చితమైన సమాచారం వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్



- దావోస్ పర్యటన నుంచి చంద్రబాబు తిరుగుప్రయాణం
- దావోస్ లోనే ఉండనున్న లోకేశ్
- కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తో లోకేశ్ భేటీ
- ఏపీ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్న రవికుమార్

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైనప్పటికీ, మంత్రి నారా లోకేశ్ దావోస్ లోనే ఉన్నారు. ఇవాళ ఆయన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో ఎస్. రవికుమార్ తో దావోస్ బెల్వడేర్ లో భేటీ అయ్యారు. రవికుమార్ తో భేటీ అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుంచి రాష్ట్రానికి త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోందని చెప్పారు. "శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ ను ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీలో డీప్ టెక్ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్

వివరాలు 2లో..

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నారా లోకేశ్ బర్త్ డే వేడుకలు



- మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు
- టీడీపీ ప్రధాన కార్యాలయంలో కేక్ కటింగ్
- కేక్ కట్ చేసి ఇతర నేతలకు తినిపించిన మంత్రి గొట్టిపాటి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, విద్య, మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ (జనవరి 23)) పుట్టినరోజు జరుపుకుంటున్నారు.

వివరాలు 2లో..

## దావోస్ ఖర్చెంత?... పెట్టుబడులు ఎన్ని?



పెన్ పవర్ డెస్క్:ఏపీలోని కూటమి సర్కార్ కు దావోస్ పర్యటనపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. దావోస్ నుంచి ప్రభుత్వం ఎన్ని పెట్టుబడులు తెచ్చిందని, అక్కడికి వెళ్లి రావడానికి ఎంత ఖర్చు చేసిందని ఆయన ప్రశ్నించారు."దావోస్ వెళ్లిరావడానికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? దావోస్ నుంచి పెట్టుబడులు ఏమేరకు తెచ్చారు? తెలియపరిస్తే వినాలని ఉంది!" అంటూ అంబటి ట్వీట్ చేశారు. కాగా, సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేశ్ దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో సదస్సులో పాల్గొన్న విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు అక్కడ వరుస సమావేశాలతో బిజీగా గడిపిన చంద్రబాబు ఇవాళ తిరుగు పయనం కాగా, మంత్రి లోకేశ్ ఇంకా అక్కడే ఉన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమ విలీనానికి సెయిల్ సిద్ధమే... కానీ!



- ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజీ
- సెయిల్ లో విలీనమే దీర్ఘకాలిక పరిష్కారం అవుతుందన్న వాదనలు
- విలీనం చేసుకోబోమని సెయిల్ ఎక్కడా చెప్పలేదన్న శ్రీనివాసవర్మ
- అయితే అందుకు కొంత సమయం కోరుతోందని వివరణ
- ముందు, స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టాల్సి ఉందంటోందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఇటీవల విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11.440 కోట్లతో ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ పెద్దలు ఈ ప్యాకేజీని స్వాగతిస్తుండగా, విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడం, సొంతంగా ఉక్కు గనులు కేటాయించడమే దీర్ఘకాలిక పరిష్కారం అవుతుందని వివిధ

వివరాలు 2లో..

## చెక్ బౌన్స్ కేసులో రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష

- చెక్ బౌన్స్ కేసుపై క్లారిటీ ఇచ్చిన రామ్ గోపాల్ వర్మ
- చెక్ బౌన్స్ కేసులో ఆర్‌జీవీకి 3 నెలల జైలు శిక్ష విధించిన ముంబయి అంధేరీ కోర్టు
- అలాగే వర్మపై నాన్‌బెయిలబుల్ వారెంట్ కూడా జారీ
- ఈ కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందించిన దర్శకుడు
- ఇది తన మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు అని వివరణ
- దీనిపై తన న్యాయవాదులు కోర్టుకు హాజరవుతున్నారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:చెక్ బౌన్స్ కేసులో వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి అంధేరీ మేజిస్ట్రేట్ కోర్టు 3 నెలల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. అలాగే ఆర్‌జీవీపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను కూడా జారీ చేసింది. అయితే, ఈ కేసుకు సంబంధించి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వర్మ స్పందించారు. "నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను. ఇది 7 ఏళ్ల క్రితం నాటి విషయం. ఇది నా మాజీ ఉద్యోగికి

వివరాలు 2లో..

## చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్

- అదానీపై చర్యలకు భయపడుతున్నారనేది నిజం: చంద్రబాబుపై షర్మిల ఫైర్
- అదానీపై చర్యలకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలంట అని షర్మిల ఎద్దేవా
- అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని వ్యాఖ్య
- తక్షణమే ఏసీబీని రంగంలోకి దించాలని డిమాండ్



వివరాలు 2లో..

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

- డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించిన నిమ్మల రామానాయుడు
- నిర్వాసితుల ఖాతాల్లోకి వెయ్యి కోట్లు జమ చేశామని వెల్లడి
- మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి



వివరాలు 2లో..

## రాహుల్ గాంధీకి అస్వస్థత

- ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్
- ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ

వివరాలు 2లో..

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

- మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడి
- మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు
- కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా

పెన్ పవర్ డెస్క్:ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది. మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది.

వివరాలు 2లో..






# నక్సల్స్ లేని దిశగా భారత్

అయిదు దశాబ్దాలకుపైగా ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుం డా చేసిన మావోయిస్టు ఉద్యమం దేశంలో ఇప్పుడు కనుమరు గు కానుందా? అంటే అవుననే అనిపిస్తోంది. ఒకప్పుడు దేశంలోని చాలా రాష్ట్రాలకు విస్తరించిన ఈ ఉద్యమం ఇప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. దండకారణ్య ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగి స్తున్న మావోయిస్టులను తుదముట్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత రెండు మూడేళ్లుగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026 మార్చి చివరినాటికి మావోయిస్టురహిత దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత జోరందుకుంది. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దీనిపై తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నది. సీఆర్‌పీఎఫ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడాలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరగుతున్నది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.తాజాగా రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో కీలక నేతలు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు తెలుస్తోంది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరి వద్ద జరిగిన దాడి కేసులో చలపతి ప్రధాన నిందితుడు. చిత్తూరు జిల్లాకు చెందిన ఇతనిపై కోటి రివార్డు ఉండడం గమనార్హం. రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలయిన గరియాబంద్, నౌపాడ జిల్లాల అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తిరుగుతున్నారన్న నిఘావర్గాల సమాచా రం ఆధారంగా చత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా వెయ్యి మందికిపైగా కలిసి మూడు రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్‌లో మావోయిస్టులకు చావుదెబ్బ తగిలింది. కొత్త ఏడాది ప్రారంభమయిన 20 రోజుల్లోనే ఇప్పటివరకు 40 మందికి పైగా మావోయిస్ట లు మృతి చెందారు. ఈ నెల 16న బీజాపూర్ జిల్లాలోని కాంకేర్‌లో జరిగి న ఎన్‌కౌంటర్‌లో18 మంది మావోయిస్టులు హతమయ్యారు. రెండు ఎన్‌కౌంటర్లలో పలువురు కీలక నేతలు హతమైనట్లు మావోయిస్టు వర్గాలే అంగీకరించాయి. ఇక గత ఏడాది జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో 219 మం ది నక్సల్స్‌ను భద్రతా దళాలు మట్టుబెట్టాయి.వీరంతా బస్తర్ ప్రాంతంలో హతమైనవారే. ఎన్‌కౌంటర్ల సందర్భంగా భద్రతా దళాలు ఏకే47, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లులాంటి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు డంప్‌ల ను స్వాధీనం చేసుకున్నాయి. అంతేకాకుండా 800 మందిని అరెస్టు చేయ గా, మరో 802 మంది ఆయుధాలను వదిలిపెట్టి పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. తాజా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా స్పందిస్తూ నక్సల్ ఉద్యమం అవసాన దశలో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం.అమిత్ షా వ్యాఖ్యలు నిజమేనని కొంతకాలంగా జరుగుతున్న ఘటనలను చూస్తే అర్థమవుతుంది. నక్సల్స్‌కు ఆయువుపట్టయిన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఏర్పడడంతో కేంద్రం బస్తర్ అటవీ ప్రాంతంలో చేపట్టిన 'ఆపరేషన్ ప్రహార్'కు స్థానిక బలం కూడా తోడయింది. అత్యాధునిక ఆయుధాలు,డ్రోన్లు లాంటి సాంకేతికతతో కేంద్రబలగాలు చేపట్టే గాలింపు చర్యలకు రాష్ట్ర పోలీసు బలగాలు దన్నుగా మారాయి.దీంతో బలగాలు గత కొన్ని నెలలుగా అడవంతా జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులు ఎదురుపడితే చాలు విగతజీవులుగా మారిపోతున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలగా నక్సల్స్ ఉద్యమంలోకి కొత్తగా రిక్రూట్‌మెంట్లు జరగడం లేదు. ఒకప్పుడు యువతను పెద్దగా ఆకర్షించిన ఈ ఉద్యమం ఇప్పుడు ఆ స్థాయిలో వారిని ఆకట్టుకోలేకపోతోంది. మరోవైపు అభివృద్ధి ఫలాలు తెచ్చిన మార్పు ఫలితంగా యువకులు ఎక్కువ మంది చదువులు, ఉద్యోగాలవైపు మొగ్గు చూపుతున్నారు.అంతేకాదు అయిదు దశాబ్దాల ఉద్యమంలో సాధించింది ఏమీ లేదని, వేలాది మంది బందూకులకు బలిగావడం ఒక్కటే మిగిలిందని వారికీ అర్థమవుతోంది. దళంలో ఉన్న కీలక నేతల్లో చాలామంది వయోభారానికి తోడు అనారోగ్యాల బారిన పడ్డంతో జనజీవన స్రవంతిలో కలవడానికి మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా అన్ని సాయుధ పోరాటాలలాగే ఈ ఉద్యమం కూడా రోజురోజుకు చిక్కి శల్యమవుతోంది. కనుమరుగు కావడం ఎంతో దూరంలో లేదనిపిస్తోంది.

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

- మొదటి పేజీ తరువాయి

అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రయోగశాలను సందర్శించి ప్యానల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల అకౌంట్లలోకి ఇటీవల వెయ్యి కోట్లు జమ చేశామని తెలిపారు. మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి రెండో కట్టరు పని చేస్తుందని... మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వెయ్యి కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.

## రాహుల్ గాంధీకి అస్వస్థత

- మొదటి పేజీ తరువాయి

బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

# కృత్రిమ మేధస్సులో మానవ సామర్థ్య పరిరక్షణకు విద్యేకీలకం

### నేడు అంతర్జాతీయ విద్యా దినోత్సవం




విద్య అవసరం గుర్తించి ఐక్యరాజ్య సమితి ప్రతీ ఏట జనవరి 24న అంతర్జాతీయ విద్యా దినోత్సవం (ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ డే)ను చేయాలని నిర్ణయం తీసుకున్నది. ప్రపంచవ్యాప్తంగా పిల్లలకు విద్య నాణ్యత మారుతూ ఉంటుంది, మిలియన్ల మంది ఇప్పటికీ ఈ ప్రాథమిక మానవ హక్కును కోల్పోతున్నారు. మెరుగైన విద్యా సంస్కరణల కోసం ప్రచారం చేయడానికి, అందరికీ విద్య అందుబాటులో ఉండటానికి ప్రపంచ వ్యాప్తంగా విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. శాంతి మరియు అభివృద్ధిలో విద్య పాత్రను జరుపుకోవడానికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ) జనవరి 24ని అంతర్జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించింది. దీనిని డిసెంబర్ 3, 2018న 73/25 తీర్మానం ద్వారా యుఎన్‌జిఎ అధికారికంగా ప్రకటించింది. ఈ దినోత్సవ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, యునెస్కో ప్రతీసంవత్సరం ఒక థీమ్‌నుపేర్కొంది: 2018సంవత్సరం థీమ్: అందరికీ సమగ్రమైన, సమానమైన మరియు నాణ్యమైనవిద్య 2019 : శాంతి మరియు అభివృద్ధిని సాధించడంలో విద్య పాత్ర.

2020: ప్రజల శ్రేయస్సు మరియు శాంతి కోసం అభ్యాసం 2021 కోవిడ్-19 తరం కోసం విద్యను పునరుజ్జీవింపజేయడం 2022:విద్యలో సవాళ్లను పరిష్కరించడానికి పరివర్తనాత్మక మార్పు 2023: సామాజిక వృద్ధి మరియు వ్యక్తిగత సాధికారతకు పెట్టుబడి విద్య 2024: స్థిరమైన భవిష్యత్తుకు పునాదిగా శాంతి మరియు సామరస్యాన్ని పెంపొందించడంలో విద్య పాత్ర.

2025 సంవత్సరం " ఏఐ మరియు విద్య: ఆటోమేషన్ ప్రపంచంలో మానవ సామర్థ్యంని పరిరక్షించడం" అనే థీమ్‌తో ఏడవ అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటుంది. కృత్రిమ మేధస్సు మరియు సాంకేతికత తీసుకువచ్చే వేగవంతమైన మార్పులను ప్రజలు అర్థం చేసుకోవడానికి, వాటికి అనుగుణంగా రూపొందించడానికి విద్య ఎలా సహాయపడుతుందనే దానిపై ఈ థీమ్ దృష్టి పెడుతుంది.

**అంతర్జాతీయ విద్యా దినోత్సవం 2025 లక్ష్యం:**

- ముఖ్యంగా బోధన, అభ్యాసం, మూల్యాంకనం మరియు విద్యా పరిపాలన కోసం ఏఐ అందించే కొత్త అవకాశాలను పరిశీలించండి.
- ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కోసం యునెస్కో ఏఐ సామర్థ్య చట్రాలకు అనుగుణంగా, ఏఐసాంకేతికతలను అర్థం చేసుకోవడానికి, ఉపయోగించడానికి మరియు ప్రభావితం చేయడానికి అవసరమైన సామర్థ్యాలతో విద్యావేత్తలు మరియు అభ్యాసకులను సన్నద్ధం చేయడం ద్వారా కీలకమైన ఏఐ అక్షరాస్యత అభివృద్ధిని ప్రోత్సహించండి.
- వ్యక్తిగత సంబంధాలు మరియు భావోద్వేగ మేధస్సును పెంపొందించడం వంటి అభ్యాసానికి అవసరమైన మానవ అంశాలను భర్తీ చేయడానికి బదులుగా ఏఐ పూరిస్తుందని నిర్ధారించుకోండి.

సమాజంలో విద్యకున్న ప్రాముఖ్యత మరి ఏ ఇతర రంగానికి లేదనడంలో అతిశయోక్తి లేదు. విద్య అనేది వృద్ధి, పురోగతిని నిర్ధారించడానికి ఉపయోగించబడే కీలక సాధనం. ఐతే దురదృష్టవశాత్తు అందరికీ నేడు సమానమైన విద్యావకాశాలు కరువయ్యాయి. దీనికితోడు మహమ్మారి కోవిడ్-19 కారణంగా దేశాల్లో పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల మూసివేత వలన పూరింపశక్యంగాని అంతరం ఏర్పడినది . ఆన్‌లైన్ విద్య కొంత వెసులుబాటు అందించినా పూర్తి స్థాయిలో విద్యార్జనకు దోహదపడటంలో వెనుకబడే ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**విద్యలో కృత్రిమ మేధస్సు(ఏఐ)మరియు ఆటోమేషన్:**

ఇటీవలి సర్వేల ప్రకారం, అధిక ఆదాయ దేశాలలో, సెకండరీ స్కూల్ విద్యార్థులలో మూడింట రెండు వంతుల మంది విద్యా పనులను పూర్తి చేయడానికి "ఆటోమేట్" చేయడానికి జనరేటివ్ ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు. సాంకేతికత ఎలా పనిచేస్తుందో, దాని ప్రస్తుత మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న సామర్థ్యాలు, దాని బలాలు, దాని పరిమితులు మరియు దాని ప్రమాదాల గురించి నిర్ణయాలు తీసుకోవడానికి ఏఐ ని అర్థం చేసుకోవడం అవసరం. ఉపాధ్యాయులు మరియు పాఠశాలలు విద్యార్థుల పనిని అంచనా వేయడానికి మరియు ప్రతిస్పందించడానికి ఏఐ సాంకేతికతలను కూడా నిర్దేశిస్తున్నాయి. విద్యా రంగం లోపల మరియు వెలుపల యంత్రాలు తీసుకునే చర్యలకు జవాబుదారీతనాన్ని ఎలా కొనసాగించాలో స్పష్టం చేయడం కూడా విద్య మరియు పరిశోధనలు విప్పుటకు సహాయపడే తక్షణ పని.

**కృత్రిమ మేధస్సుసామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి విద్య:**

విద్యపై ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యం (ఎస్ డిజి4) దిశగా దేశాలు ఎలా పురోగతిని వేగవంతం చేస్తున్నాయో యునెస్కో కొత్త నివేదిక అంతర్దృష్టిని అందించింది. ఇది వారి విద్యా వ్యవస్థలను మార్చడానికి దేశాల చర్యల ఉదాహరణలను హైలైట్ చేస్తుంది. ఈవిధంగా యునెస్కో విద్యను ప్రపంచ ఎజెండాలో అగ్రస్థానంలో ఉంచింది.



ప్రొఫెసర్ డాక్టర్ శ్రీగౌరి కోసూరి
సవీత స్కూల్ ఆఫ్ లా,
సవీత విశ్వవిద్యాలయం, చెన్నై.

# చంద్రబాబు మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో గత ప్రభుత్వంసెకీతో చేసుకున్న ఒప్పందంపై ఆ మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల. అదానీపై చర్యలకు కచ్చితమైన సమాచారం కావాలని.. సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటామంటున్న చంద్రబాబు మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్ అని అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారని.. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని ప్రశ్నించారు షర్మిల.అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టీ కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని.. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారని అన్నారు షర్మిల.ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువు, అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడు ఎలా అయ్యాడంటూ ప్రశ్నించారు షర్మిల. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని, అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి రూ. 17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని, అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని అన్నారు.

%అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని.. ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే.. మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లే అని అన్నారు షర్మిల.అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని... అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించాలని... నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చాలని సీఎం చంద్రబాబును కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందంటూ ట్వీట్ చేశారు షర్మిల.

# విశాఖ ఉక్కు పరిశ్రమ విలీనానికి సెయిల్ సిద్ధమే... కానీ!

- మొదటి పేజీ తరువాయి

వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికిప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమ విలీనానికి సెయిల్ అభ్యంతరం చెబుతోందని కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కు ప్రస్తుతం ప్యాకేజీ ప్రకటించారని, కాబట్టి స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టిన తర్వాతే విలీనం గురించి ఆలోచిస్తామని సెయిల్ స్పష్టం చేసిందని వివరించారు. అంతేతప్ప, స్టీల్ ప్లాంట్ ను ఎప్పటికీ విలీనం చేసుకునేది లేదని సెయిల్ ఎక్కడా చెప్పలేదని, దీనిపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. "సెయిల్ చెబుతున్నది ఇదే. విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉంది కాబట్టి మీరు ప్యాకేజీ ఇవ్వండి... మేనేజ్ మెంట్ మాకు అప్పగించండి అని సెయిల్ చెబుతోంది. మీరిచ్చిన ప్యాకేజితో మేం మేనేజ్ మెంట్ చేసి ఆ ఉక్కు కర్మాగారాన్ని ఒక సక్రమ మార్గంలోకి తీసుకువచ్చేందుకు, నష్టాల నుంచి గట్టెక్కించేందుకు ప్రయత్నం చేస్తాం... నష్టాల నుంచి బయటికి తీసుకువచ్చాకే విశాఖ ఉక్కు పరిశ్రమను విలీనం చేసుకునే ప్రక్రియ గురించి ఆలోచిస్తాం... అంతే తప్ప ఉన్నపళంగా ఫ్యాక్టరీని విలీనం చేసుకోలేం... అందుకు కొంత సమయం పడుతుంది అని సెయిల్ చెబుతోంది" అని శ్రీనివాసవర్మ వివరించారు.

దీన్నిబట్టి, విశాఖ ఉక్కు పరిశ్రమను విలీనం చేసుకోవడంపై సెయిల్ సిద్ధంగానే ఉందని అర్థమవుతోందని, విలీనం చేసుకోవడంలేదనే మాట వాస్తవం కాదని స్పష్టం చేశారు.

# కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్

- మొదటి పేజీ తరువాయి

అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్ -2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివాటిలో హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరాం" అని లోకేశ్ వివరించారు.

కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ లో పనిచేస్తున్న 80 వేల మంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలను ప్రకటించామని తెలిపారు. గ్లోబల్ స్కిల్ ఇనిషియేటివ్ లో భాగంగా జనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారిత కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్ కౌంటర్లో మరో మావోయిస్టు కీలక నేత మృతి

- మొదటి పేజీ తరువాయి

నేత చంద్రహాస్ తల్లిదండ్రులు నరసింహ,లక్ష్మిలు అక్క పార్వతి చెల్లి మీరా ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని తమకు అప్పగిస్తే అంత్యక్రియలు నిర్వహించుకుంటామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నారా లోకేశ్ బర్త్ డే వేడుకలు

- మొదటి పేజీ తరువాయి

లోకేశ్ జన్మదిన వేడుకలను మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ సలహాదారు ఎం.ఏ.షరీఫ్ ల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్, వర్ల రామయ్య కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దావోస్ పర్యటనలో నారా లోకేష్ రాష్ట్రం కోసం చేస్తున్న కృషి ఫలించాలని, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావాలని, తద్వారా రాష్ట్ర యువత భవిష్యత్తు బాగుండాలని నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాతర్ల రమేష్, ఏవీ రమణ, కోడూరి అఖిల్ కుమార్, హసన్ బాషా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు. దీనిపై నా న్యాయవాదులు కోర్టుకు హాజరవుతున్నారు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకు మించి నేను ఏమీ చెప్పలేను" అంటూ ఆర్‌జీవీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.కాగా, చెక్ బౌన్స్ కేసులో ఆర్‌జీవీకి మూడు నెలల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం... మూడు నెలల్లోగా ఫిర్యాదుదారుడికి రూ. 3.72 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అలా చేయని పక్షంలో మరో 3 నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తామని కోర్టు పేర్కొంది. 2018లో మహేష్ చంద్ర అనే వ్యక్తి వేసిన ఈ చెక్ బౌన్స్ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. గత ఏడేళ్లుగా కోర్టులో వాదనలు జరుగుతూనే ఉన్నాయని, వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దాంతో ఆగ్రహించిన ధర్మాసనం ఆయనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది.

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

- మొదటి పేజీ తరువాయి

పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది.

కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.



## బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి సుభాష్.

**కె గంగవరం పెన్ పవర్ జనవరి 23:** కె గంగవరం మండలం పేకేరు శివారు నల్లచెరువుపుంత గ్రామంలో 74 లక్షలతో నిర్మిస్తున్న బి.టి. రోడ్డుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన అనంతరం గ్రామంలోని కూటమి నాయకులు అభిమానులు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి సుభాష్ పాల్గొని కేక్ కట్ చేసే అందరికీ పంచారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు




## రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి స్ఫూర్తి దాయకం

- **పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
- **రామచంద్రపురంలో మంత్రి పలు సేవా కార్యక్రమాలు**
- **మంత్రి వాసంశెట్టి సుభాష్**

**కాజులూరు,పెన్‌పవర్,జనవరి 23 :**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గురువారం లయన్స్ క్లబ్ కళ్యాణమండపంలో అనాధ శరణాయాలల్లో ఉన్న వృద్ధులు, అనాధలకు,అలాగే పారిశుద్ధ్య కార్మికులు 200 మందికి పైగా కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్ వివి ఎస్ఎస్ చౌదరి (యండగండి) సౌజన్యంతో ఏర్పాటుచేసిన వస్త్రాలను మంత్రి వాసంశెట్టి సుభాష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. పేదరికం లేని సమాజం దిశగా కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పాలనలో మంత్రి లోకేష్ తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. సుమారు 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పార్టీకు జవసత్వాలు అందించారని కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా తనదైన శైలిలో పాలనపై పట్టు సాధించి పెను మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మరోపక్క రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు పెట్టు బడులు వచ్చే విధంగా కృషి చేశారని గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఆరు మాసాల్లో గుంతలు లేని రోడ్లు నిర్మించామని మంత్రి సుభాష్ వెల్లడించారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు, పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమం చేశారు. సేవా భావంతో అన్నదానం, వస్త్రధానముకు సహకరించిన యండగండి చౌదరిని మంత్రి సుభాష్ అభినందించారు.అంతకు ముందు మంత్రి చిన్నారులతో కలిసి లోకేష్ బర్త్‌డే కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## ఆచంటలో డయాలసిస్ సెంటర్ నెలకొల్పుతాం

### 300 లక్షల కోట్లు డబల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధి చేసాం

### మూడు కోట్లతో సమీకృత హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ

**పెనుమంట్ర(ఆచంట), జనవరి 23,పెన్ పవర్ :** ఆచంటలో కోటి రూపాయలతో డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేసామని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. గురువారం సాయంత్రంఆచంట మండలం ఆచంట వేమవరం లో రూ 3 కోట్లతో నిర్మించిన సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహాన్ని కేంద్ర ఉగ్గు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రారంభించారు . అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ , కేంద్రం లో ఎన్డీఏ కూటమి డబల్ ఇంజన్ సర్కార్తో గడిచిన ఆరు నెలల్లో 300 లక్షల కోట్లతో నిధులు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆదుకునేందుకు మోడీ సర్కార్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో డబల్ ఇంజిన్ సర్కార్ వేగవంతమైన అభివృద్ధికి నాంది పలుకుతుందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు, తీర ప్రాంతంలో పోర్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేసామని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో అభివృద్ధి నిధులు మళ్లించారని కూటమిపాలనతో మళ్లీ అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. హాస్టల్ నిర్మాణంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు విద్యనభ్యసించేందుకు దోహదం చేస్తుందన్నారు గత ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్ కూడా నోచుకోలేదని కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రూప్ వన్, డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత శిక్షణ అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సబ్ కలెక్టర్ దాసి నెహ్రూ, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగిమర్తి సూర్యకుమారి, దొంగ నాగార్జున, బి కే, వాటర్ డిస్ట్రిబ్యూటరీ సంఘం చైర్మన్ వెలగల బుల్లి రామిరెడ్డి, గణపతినీడి రాంబాబు, ఆచంట నియోజకవర్గం టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, రవి వర్మ, బిజెపి ఆచంట నియోజకవర్గం కన్వీనర్ కేహెచ్ వి ప్రసాద్ రెడ్డి, ఉన్నమాట్ల కపర్ధి, బిజెపి జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.








- టీడీపీ నేత వీర్రాజు చౌదరి రక్తదాన శిబిరం ఏర్పాటు
- శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్

## గొల్లపాలెంలో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**కాజులూరు,పెన్‌పవర్,జనవరి 23 :**రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ సీనియర్ నేత డాక్టర్ చుండ్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో గొల్లపాలెంలో గురువారం ఆయన స్వగృహం నందు విష్ణు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి సిబ్బందితో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.దీనిలో భాగంగా శ్రీ అభయ్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయగా లోకేష్ అభిమానులు రక్తదానం చేసేందుకు ఉత్సాహంగా యువగళం యూత్ ముందుకొచ్చింది.చౌదరి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించి,సేవాకార్యక్రమాలు నిర్వహణకు కృషిచేస్తున్న చుండ్రు వీర్రాజు చౌదరిని ప్రత్యేకంగా మంత్రి అభినందించారు.రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలకు, నాయకులకు,కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ,ఐతపూడి సర్పంచ్ పెద్దిరెడ్డి చంద్రరావు, తిప్పరాజుపాలెం యాళ్ల వరప్రసాద్‌లు పార్టీకి చేస్తున్న సేవలకు గాను మంత్రి పూలమాలలతో సత్కరించారు. అనంతరం మెడికల్ క్యాంప్,బ్లడ్ బ్యాంక్ సిబ్బందిని కలిసి సేవాకార్యక్రమాలు పరిశీలించారు. పలువురితో మంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం చౌదరి ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి కట్ చేశారు.ఈసందర్భంగా కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని మంత్రి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మరో రెండేళ్లు ఆగితే 5లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రానున్నరోజుల్లో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు.గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర పరిస్థితి వెంటిలేటర్ మీదకు వెళ్లిపోవడం జరిగిందని మంత్రి ప్రతిపక్షం పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈకార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, చుండ్రు రుద్రరావు చౌదరి,డేగల సతీష్, అంగర కృష్ణ,నక్కా శ్రీనివాస్,నెక్కంటి పెదబాబు,కోట తాతబ్బాయి,పెంకే అప్పారావు,చొల్లంగి వెదుళ్లయ్య, సాయిబాబు,కంచుమర్తి బాబూరావు, మంజేరు రామకృష్ణ, పిల్లారిశెట్టి రాంబాబు,పెంకే సాంబశివరావు,కూటమి నాయకులు, కార్యకర్తలు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు.

**కె గంగవరం పెన్ పవర్ జనవరి 23:** కె గంగవరం మండలం కోటిపల్లి గ్రామం నాలుగవ వార్డులో గొడవర్తి రామకృష్ణ, సుభాష్ సేవ సమితి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లలతో కేక్ కటింగ్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవననిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జనవరి 23:**భవననిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణకు తక్షణచర్యలు తీసుకుని, వివిధ సంక్షేమ కార్యకలాపాలను వెంటనే ప్రారంభించాలని ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం గురువారం సిపాయిపేట లోని యూనియన్ కార్యాలయంలో జరిగింది.

సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణపై వెంటనే చర్యలు తీసుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు యాభైలక్షల మంది కార్మికులు భవన నిర్మాణ రంగంలో ఉన్నారని, అందులో 22 లక్షల మంది వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా ఉన్నారని, గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా బోర్డు నిర్వీర్యం అయ్యిందని విమర్శించారు. బోర్డు విషయంలో ప్రభుత్వ నేతలు సానుకూలంగా స్పందించారని , అయితే ఆ దిశగా చర్యలు తీసుకోలేదని , దానిపై కార్మికులు ఆందోళన చెందుతున్నారని సోమసుందర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచినా సమస్య పరిష్కారం దిశగా అడుగు ముందుకు పడలేదని అన్నారు. బోర్డు పథకాల అధ్యయనం కోసం మాజీ ఐఎఎస్ అధికారులతో కమిటీ వేస్తానని కార్మికమంత్రి హామీ ఇచ్చి కూడా మూడు నెలలు అయ్యిందని, ఆ కమిటీ కూడా ఏర్పాటు కాలేదని అన్నారు. భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ యూనియన్ కార్యకలాపాలపై కార్యదర్శి నివేదిక ఇచ్చారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున ఓపికగా ఎదురు చూస్తున్నామని అన్నారు.

ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ తోపాటు కార్మికుల మిగిలిన సమస్యల పరిష్కారం కోరుతూ త్వరలో ఏఐటీయూసీ చేపట్టనున్న ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తాడేపల్లిగూడెం ఏరియా భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీను మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు సమస్యపై పోరాడటం తప్పదని హెచ్చరించారు.

## వాడపాలెంలో ఘనంగా సుభాష్ చంద్రబోష్ జయంతి వేడుకలు

నేతాజీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి:ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్ ,జనవరి23:**దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించిన వారిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యుడని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు.కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో గురువారం ధర్మసూత్రం ఆధ్యాత్మిక వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలకు హాజరై నేతాజీ విగ్రహానికి ఎమ్మెల్యే సత్యానందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటాన్ని ఎంచుకుని యువతకు ఆదర్శంగా నిలిచిన నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల నిర్లక్ష్యం.. మహిళలపై దాడులకు కారణం

- ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 23:**మహిళల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్యం,చిన్నచూపు కారణంగానే మహిళలపై దాడులు యధేచ్ఛగా కొనసాగుతున్నాయని, పసిపిల్లలు నుంచి వృద్ధులు వరకు అత్యాచారాలు, హత్యలకు గురవుతున్నారని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి విమర్శించారు. గురువారం స్థానిక కపర్థీ భవన్ లో జరిగిన మహిళా సమాఖ్య పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశానికి మహిళా సమాఖ్య నాయకురాలు ఎన్.నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. పుష్పకుమారి మాట్లాడుతూ మహిళల రక్షణకు చేసిన చట్టాలు సమర్ధవంతంగా అమలు చేయడం లేదన్నారు. మహిళల అభివృద్ధి, సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్నామని చెపుతున్న ప్రభుత్వాలు ఆచరణలో చిత్తశుద్ధి కనుపరచడం లేదన్నారు. ఎన్నికల ముందు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లు ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు అమలు జరుపడం లేదని ప్రశ్నించారు. అలాగే ఎన్నికల ముందు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అమ్మఒడి, ఉచిత బస్సు సౌకర్యం లాంటి హామీలు ఎందుకు అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. గ్రామ,పట్టణ, మండల,జిల్లా అన్ని స్థాయిల్లోను మహిళా సంఘాలు నిర్మాణం చేసుకొని మహిళలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుకు, మహిళల పట్ల కొనసాగుతున్న వివక్ష, దాడులకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు.

అనంతరం మహిళా సమాఖ్య తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షురాలుగా వడ్డాది మేరీ,ప్రధాన కార్యదర్శిగా ఎన్.నాగలక్ష్మి,కోశాధికారిగా ఎం. ప్రసన్న, ఉపాధ్య క్షురాలుగా బొక్కా స్వర్ణకుమారి, సహాయ కార్యదర్శిగా జె.సీత,కమిటీ సభ్యులుగా కర్రి సత్యవతి, ఎన్.సురేఖ, ఎ.ప్రభ,వి.పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఇందుకూరు పంచాయితీలో ఘనంగా యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి23:**యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఇందుకూరు పంచాయితీలో నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మీడియాతో మాట్లాడుతూ...తెలుగువారి అభివృద్ధికి పురోభివృద్ధికి బాటలు వేసే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తున్నటువంటి లోకేష్ కి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఐటీ రంగమే కాకుండా విద్యా రంగంలోనూ అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేసుకొని ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలూ కృషి చేస్తూ భావితరాలకు ఆశాజ్యోతిగా అదేవిధంగా కార్యకర్తలకు అండగా ఉన్నటువంటి లోకేష్ కి ప్రత్యేకంగా మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ రాష్ట్రంలో భావి నాయకుడిగా తెలుగుదేశం పార్టీని తెలుగువారు ఉన్నంతకాలం తీసుకువెళ్లే విధంగా ప్రయత్నాలు చేస్తూ అదేవిధంగా కార్యకర్తలకు మనోధైర్యం ఇస్తున్నటువంటి లోకేష్ కు మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ,అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ముచ్చు నాగేశ్వరరావు,నియోజవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్,మాజీ ఎంపీటీసీలు చారపు రాంబాబు,కీర్తి గంగరాజు,ఇరేటి బ్రాహ్మజీ, పిసా కమిటీ ఉపాధ్యక్షులు కందికొండ గౌరిశ్వరి,ముచ్చు బాబురావు,అరకు పార్లమెంటు ఎమ్ స్ పి అధ్యక్షులు పల్లపాటి నాగేశ్వరావు,లంక హరి,రాచ శ్రీనివాసరెడ్డి,దబ్బా నాని,కర్రీ రాజీవ్,మల్లేష్, పాతాళ పండు,జనసేన నాయకులు కొమరం దొరబాబు, కారం దుర్గ ప్రసాద్, కొండ్ల సురేష్ రెడ్డి, తెలుగు మహిళలు జమ్మూ కవిత, ఇరేటి సుజాత,ఇరేటి పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పింఛన్ల తనిఖీ



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 23:**మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం దివ్యాంగుల పింఛన్ల తనిఖీ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ 15 వేలు పొందుతున్న 32 మంది ఇంటికి ప్రత్యేక వైద్య బృందం సందర్శించింది. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డి.సువర్చలాదేవి, డి.సాయి కిషోర్ నేతృత్వంలో ప్రత్యేక వైద్య బృంద సభ్యులు ఎన్,.అశోక్, సీబీవీ సారథి తదితరులు దివ్యాంగుల వికలాంగ ఖచ్చితత్వాన్ని పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. పెదపళ్ల పీహెచ్‌సీ పరిధిలో 11 మంది దివ్యాంగులకు గాను 10 మందికి, చొప్పెల్ల పీహెచ్‌సీ పరిధిలో 22 మందికి గాను 12 మందికి పరీక్షలు నిర్వహించారు. మిగిలిన దివ్యాంగులకు ఈనెల 27న వికలాంగ పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్య బృందం తెలిపింది.

# యువత వివేకానందుని ఆలోచనలను, ఆకాంక్షలను ఆకళింపు చేసుకోవాలి..






- పురస్కార బహూకరణ సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జనవరి 23:**యువత తన వ్యక్తిత్వ నిర్మాణానికి, పరిపూర్ణ నైపుణ్యతను సాధించడానికి వివేకానందుని ఆలోచనలను ఆకాంక్షలను ఆకళింపు చేసుకుని ముందుకు సాగాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం అనపర్తి రామకృష్ణ సేవా సమితి వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన మహామహులకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాల బహుకరణ సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గురువారం అనపర్తి మండలం దుప్పలపూడి లో ఆర్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పురస్కారాల బహూకరణ సభలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మహనీయుడు స్వామి వివేకానంద భావజాలాన్ని అనపర్తి ప్రాంతంలో అందరికీ అందజేయాలని లక్ష్యంతో అనపర్తి రామకృష్ణ సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అమెరికా దేశంలోని చికాగో పట్టణంలో ఆరోజు స్వామి వివేకానంద చేసిన ప్రసంగమే భారతదేశాన్ని అగ్రదేశాల సరసన నిలబెట్టిందన్నారు. మరో అతిథిగా విచ్చేసిన

శ్రీరామకృష్ణ మఠం మరియు మిషన్, రాజమహేంద్రవరం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్

మాట్లాడుతూ ఈ సమాజంలో జీవిస్తున్నందుకు ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి ఎంతో కొంత ఇవ్వాలన్నారు. మానవునికి సేవలు అందిస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని, ప్రస్తుత సమాజం గుడిలో ఉండగా భక్తులుగాను బయటకు వస్తే డాకు మహారాజు లాగాను వ్యవహరిస్తున్నారన్నారు. స్వామి వివేకానంద పేరుతో అనపర్తి రామకృష్ణ సేవా సమితి ఇస్తున్న అవార్డులు ఆ స్ఫూర్తి దాతలు చేసిన సేవలకు ప్రతిరూపమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద తన భావజాలంలో వుటంకించిన నాలుగు మంచి లక్షణాలను మీ ముందు ఉంచుతాం అన్నారు. అందులో ఒకటి శరీరానికి శిక్షణ అవసరమని, అదేవిధంగా మనసుకు కూడా శిక్షణ కావాలని, మనకున్న పరిజ్ఞానం మేరకు అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి బుర్రలో జ్ఞానాన్ని నింపుకోవాలని, మనిషి సంఘ జీవి గనుక సమాజంలో సానుకూల దృక్పథంతో మసులుకోవాలని వివేకానందుడు సూచించాలన్నారు. ఆ మహనీయుని బోధనలు ఆనాడు జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని కూడా ప్రభావితం చేశాయన్నారు. చదివిన విద్యాసంస్థలకు ముఖ్య అతిథిగా వెళ్లాలని, మీ సంతకాలు ఆటోగ్రాఫర్లుగా ప్రజల్లోకి వెళ్లాలని మీరు కుట్టించుకునే చప్పట్ల జయజయ ధ్వానాలు మిమ్మల్ని ఉన్నత స్థాయిలో కూర్చోబెడతాయన్నారు. మనిషి తన మనస్సును ఆధీనంలో ఉంచుకోగలిగినట్లయితే ఈ సమాజంలో దేన్నైనా సాధించవచ్చు అన్నారు. మానవజాతిని మరమ్మత్తు చేయడానికి ఆ మహనీయుడు స్వామి వివేకానంద భారతదేశంలో జన్మించారన్నారు. ఆయన ద్వారా ఈ దేశానికి ఎంతో కీర్తి లభించిందన్నారు.

స్వామి వివేకానంద ఎక్సెన్స్ అవార్డ్ గ్రహీత రాధామనోహర్ దాస్ ప్రభూజీ


మాట్లాడుతూ సమాజంలోని ప్రజలకు దేశభక్తి దైవభక్తితోనే కొన్ని కొన్ని ఇబ్బందులు ఉంటాయన్నారు. మానవుడు సినిమాల కోసం వెంపర్లాడకూడదని మన జీవితాన్ని మరొకడు సినిమా తీసేస్తాయికి మన వ్యక్తిత్వాలు ఎదగాలన్నారు. మనిషి సమాజంలో బలంగా ఉండాలన్నారు. శారీరక మానసిక ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో బలంగా నిలవాలన్నారు. ఈ దేశంలో ఈ ప్రపంచంలో మాతృభూమి మాతృభాష మాతృ మతాలతో విశేష ప్రయోజనాలు ఉంటాయన్నారు. వివేకానంద జీవన సాఫల్య పురస్కార గ్రహీత పూర్వపు ఉపసభాపతి అవనిగడ్డ ఎమ్మెల్యేమండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఈ జాతికి గతి గమ్యం లేని సమయంలో వివేకానందుడు దీపపు స్తంభములా నిలచి దిశ నిర్దేశమయ్యారన్నారు. మాతృభాష తోనే ఏదైనా సాధించవచ్చునని వివేకానంద ఆలోచనలతో తానెప్పుడూ ఏకీభవిస్తూనే ఉంటానని మాతృభాష మృత భాష కాకూడదని లక్ష్యంతో తెలుగు భాష ఉద్యమానికి నాయకత్వం వహించానన్నారు. మాతృభాషను రక్షించుకోవాలంటే వివేకానందుని భావజాలంతో ఉన్న రచనలను ప్రతి విద్యార్థి అవపోసన పట్టాలన్నారు. వివేకానందుని భావజాలం ఎవరైతే అర్థం చేసుకోగలరు వారి బుర్రలో తెలియని శక్తి నిక్షిప్తమవుతుందన్నారు. మరో అవార్డు గ్రహీత చిలుకూరి బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సి.ఎస్ రంగరాజన్ మాట్లాడుతూ తాను ఈ అవార్డులకు దూరంగా ఉన్నానన్నప్పటికీ స్వామి వివేకానంద పేరుతో ఇస్తున్న ఈ అవార్డును తిరస్కరించలేకపోయానని వెలుగునిచ్చిన గొప్ప దీరోధాతుడు మహనీయుడు వివేకానందుడేనన్నారు. గురూపదేశంతో నడుచుకుంటున్న గొప్ప సంప్రదాయం ఏ దేశంలోనూ లేదని ఇది ఒక భారతదేశానికే దక్కుతుందన్నారు. మరో జీవన సాఫల్య పురస్కార గ్రహీత ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ సలహాదారు, బ్యారేజీల నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న పోటీ తత్వంలో ఎదురొడ్డి నిలబడడానికి క్రమశిక్షణ చాలా అవసరమని, ఆధ్యాత్మికత జ్ఞానంతో కలిసి ముందుకు సాగితే విజయం మీ వసమవుతుందన్నారు. తాను భారత దేశంలో 550 డ్యాములకు స్ట్రక్చర్ ఇంజనీరింగ్ చేసానన్నారు. సాంకేతికపరమైన ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి అవార్డులను అందుకున్నానని ఎంతటి గొప్ప బృహత్తరమైన అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రామకృష్ణ సేవా సమితికి రుణపడి ఉంటాను అన్నారు.

అంతకుముందు వివేకానంద సెంటర్ వద్ద స్వామి వివేకానంద కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మిరెడ్డి ఆయిల్ అదినేత సబ్బిళ్ళ అమ్మిరెడ్డి, రామచంద్ర పేపర్ బోర్డ్ అధినేత మేడపాటి రామలింగారెడ్డి, అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మనోజ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు కర్రి వెంకటరెడ్డి, ఈస్టర్న్ ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డిలు ఈ ఈ సభను స్వామి వివేకానంద మఠం సభ్యులు ముడే ప్రసాద్, సమితి ప్రముఖులు నల్లమిల్లి సుబ్బారెడ్డి, మల్లిడి సురేందర్ రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), బుల్లి తమ్ము ప్రముఖులు పాల్గొన్నారు.




## కార్మికుల హక్కులను కాపాడుకోవాలి

ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దానవరప్రసాద్ పిలుపు



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, జనవరి 23:**కార్మికులు తమ హక్కులను కాపాడుకోవాలని ఐఎఫ్టియు నాయకులు దానవరప్రసాద్ కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనికి బదులు రోజుకు 15 గంటల పని చేయాలంటూ ఎల్ అండ్ టి చైర్మన్ మాట్లాడడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయరాజు, ఎం రాము ,అసిన్ భాషా, సయ్యద్ బాషా , సత్యనారాయణ, కోటేశ్వరరావు, గంగాధర్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, నూకరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో గణతంత్ర వేడుకలకు పెంటపాడు విద్యార్థిని



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 23:**ఢిల్లీలో ఈ నెల 26 వ తేదీన జరిగే 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏటి కొప్పాక బొమ్మల ఆంధ్ర ప్రదేశ్ శకటాన్ని ప్రదర్శించనున్నారు. ఈ శకటం ముందు నృత్య ప్రదర్శనకు అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన పసుపులేటి నాగబాబు బృందానికి అవకాశం లభించింది.ఈ బృందంలో 16 మంది కళాకారులు ఉండగా, వారిలో నృత్య ప్రదర్శనకు పెంటపాడు పోస్ట్ బేసిక్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థిని కసిరెడ్డి కావ్య శ్రీ కి అవకాసం లభించింది. ఈ విద్యార్థినికి తల్లిదండ్రులు పూర్ణిమ,విజయభాస్కర్ చెల్లి దివ్య ఉన్నారు. తమ పాఠశాల పూర్వ విద్యార్థినికి ఇంత గొప్ప అవకాసం లభించినందుకు చాలా గర్వకారణమని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కళింగ లక్ష్మణరావు, వైస్ చైర్మన్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు రాజేష్ , గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

# మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో రక్తదానం చేసిన కాకర్ల సత్యేంద్ర

**కొవ్వూరు, పెన్ పవర్, జనవరి 23:**తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మినిస్టర్ నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో టీడీపీ యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర రక్తదానం చేసి యువనేతపై తనకున్న అభిమానాన్ని చాటుకోవటం జరిగింది. సమాజ శ్రేయస్సు కోసం, సమాజ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నన్ను కూడా భాగస్వామ్యం చేసినందుకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు అని సత్యేంద్ర అన్నారు. ఈ సందర్భంగా సత్యేంద్ర మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంత విలువైనదో అందరికీ తెలుసు అందుకే ఏ సమయం లోనైనా నేను ఇచ్చిన రక్తం ఎక్కడో చోట ఎవరికొకరికి ఉపయోపడుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావుకి, టీడీపీ సీనియర్ నాయకులు మద్దిపట్ల శివ రామకృష్ణకి, కంఠమణి రామకృష్ణకి, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరికి, సూరపనేని చిన్నికి, సూర్యదేవర రంజిత్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.



## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ..



**అడ్డతీగల, పెన్ పవర్ ,జనవరి23:** అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మండల ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మరియు మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ 42వ జన్మదిన సందర్భంగా కూటమి నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్డి. రాంబాబు కేక్ కటింగ్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ, నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గత ఆరు నెలలుగా అనేక విధాలుగా కష్టపడి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాల శ్రమిస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకు, కార్యకర్తల అభ్యున్నతి కోసం ఆయన తీసుకునే విధానాలు మరువ లేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఈ.స్వప్న కుమారి, అడ్డతీగల మండల మాజీ పార్టీ అధ్యక్షులు వంక. సతీష్, మాజీ ఎంపిటిసిలు పుడిగి.ఆదిలక్ష్మి, బలుగు.సత్యవతి, సీనియర్ నాయకులు జుజ్జవరపు. శ్రీనివాస్ చౌదరి, కేసనకుర్తి.ఆనందరావు, నాయకులు సత్తి.సత్తిరెడ్డి, కట్రు. రాఘవ, బటాని.వరలక్ష్మి, కింతాడ. నాని,మడపం.పైడి దొర, మారిశెట్టి. భద్రం,చిట్టోజి.బాపనమ్మ, బిత్తర. భూదేవి, కొల్లా.బత్తుల సురేష్, పురోడికి.దారబాబు, పొడుగు.లక్ష్మణ్, చిడికోట.నాగు, బెనరాజు.వీరరెడ్డి, బిజెపి నాయకులు బాతు.పండు, జనసేన నాయకులు, ముత్యాల. సురేష్,కట్ట.దుర్గ ప్రసాద్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 23:**తెలుగుదేశం యువ నాయకుడు, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం తెదేపా వాణిజ్య సెల్ కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, పెదపళ్ళ తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు నామాల వెంకటేష్ ల ఆధ్వర్యంలో పెదపళ్ళ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నారా లోకేష్ పేరు మీదుగా గురువారం నాయకులు రుద్రాభిషేకం నిర్వహించారు. రాష్ట్రానికి ఐటీ పెట్టుబడులు తేవడంలో మంత్రి లోకేష్ కృషి ఎనలేనిదన్నారు. యువగళం పాదయాత్ర తో పాటు, కూటమి ప్రభుత్వంలో అందర్నీ కలుపుకుని ముందుకు సాగుతూ లోకేష్ తన ప్రతిభను నిరూపించుకుంటున్నారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు లోకేష్ పొందాలని ఆకాంక్షిస్తూ తెలుగుదేశం నాయకులు నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు గొడవర్తి రాంబాబు, పిల్లి దుర్గాప్రసాద్, గారపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు సక్రమంగా అందించాలి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 23:**మండలంలోని చింతలూరు సాగునీటి సంఘం పరిధిలో చివరి భూమికి సైతం సాగు నీరు అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. జొన్నాడ నుంచి వెదురుమూడి వెళ్ళే కొత్త కాలువ పూడికతీత పనులను గురువారం ఆయన ప్రారంభించారు. చింతలూరు నుంచి ఒక కిలోమీటరు మేర కూలీలు పూడికను తొలగించారు. దశల వారీగా కాలువ వెంబడి అస్తవ్యస్తంగా ఉన్న వ్యర్థాలను తొలగించి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీనివాస్ చౌదరి పేర్కొన్నారు. అనంతరం పెదపళ్లలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు జరిగింది. వెటర్నరీ ఏడీ అనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్యశిబిరంలో చికిత్స చేయించుకున్న పాడి రైతులకు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి, ప్రభుత్వం నిధులతో పశువుల మందులను రైతులకు అందజేసారు.

# కొత్తపల్లి ఎంపిటిసి-1 మొదిలి భువనేశ్వరి మృతి

**గోకవరం పెన్ పవర్ జనవరి 23 :** మండలంలోని కొత్తపల్లి గ్రామ ఎంపీటీసీ-1మొదిలి భువనేశ్వరి (45 ) మృతి చెందారు. బుధవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆమె మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.భువనేశ్వరి వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ఎంపీటీసీగా ఎన్నికయ్యారు.ఈమెకు భర్త,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఎంపీటీసీ భువనేశ్వరి మృతి పట్ల గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి ,జెడ్పిటిసి దాసరి శ్రీరంగ, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, ఎంపీడీవో గోవింద్,టిడిపి నాయకులు దిండి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ జనపరెడ్డి సుబ్బారావు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా





**కూనవరం,పెన్ పవర్,జనవరి 23.**యువగళం నాయకుడు ఆంధ్రప్రదేశ్ విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకను మండలంలోని టిడిపి కార్యాలయం నందు కాచవరం గ్రామంలో మాజీ ఎంపీ సోడే రామయ్య,టిడిపి మండల ప్రెసిడెంట్ బారపాటి ప్రకాష్ రావు,మాజీ జడ్పిటిసి కన్యకా పరమేశ్వరి,అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.మండలంలోని కాచవరం పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,స్వీట్స్,ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు,రొట్టెలు అందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2014-19 టిడిపి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర పంచాయితీ రాజ్, ఐటిశాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై మూడు వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేసి గ్రామాల అభివృద్ధికి నాంది పలికారని,సాఫ్ట్వేర్ కంపెనీలు రాష్ట్రానికి తీసుకురావడంలో కృషి చేశారని కొనియాడారు.యువగళం పేరుతో రాష్ట్రం మొత్తం మూడు వేల కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రాంతాల ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పించారు.తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారకుడయ్యాడని అన్నారు. పెట్టుబడుల కోసం ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొని పెట్టుబడుల కోసం అహర్నిశలు కృషిచేసి రాష్ట్రానికి కంపెనీలను తెచ్చి రాష్ట్ర అభివృద్ధి కి పాటుపడుతున్న నిరంతర శ్రామికుడు లోకేష్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు,పోడియం అప్పారావు,గడేసుల ప్రేమ్చంద్,కొక్కిరేణి ఆదినారాయణ,మర్లపాటి వెంకటేష్,షేక్ సుభాని,డేగల శ్రీహరి,చేపల శ్రీను,తోటకూరి వీర్రాజు,గడేసుల ప్రసాద్, వినోద్, మేడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిజిహెచ్ ని పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

- వార్డుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్ ) ని గురువారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా ఆయన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, వైద్యులు, సిబ్బందితో కలిసి ఆసుపత్రిలో ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ, ట్రామా, సర్జికల్, మెటర్నిటీ,ఎం.ఆర్.ఐ, సిటీ స్కాన్, టీబి వార్డ్, ఓపి, నర్సింగ్ స్కూల్ విభాగాలను పరిశీలించారు. అలాగే ఆస్పత్రి ఆవరణలో రూ. 42 కోట్లతో నిర్మిస్తున్న మదర్ చైల్డ్ హెల్త్ బ్లాక్ ను పరిశీలించారు, అనంతరం ఆసుపత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న కాకినాడ జిజిహెచ్ ను మరింత అభివృద్ధి పరిచి పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.ప్రజా ప్రతినిధులు,ఆసుపత్రి వైద్యుల నుండి అభివృద్ధికి సంబంధించి వివరాలు సేకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను సమీకరించడంతో పాటు ఎంపీ లాడ్స్ నుండి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డా. యస్.లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. పి శ్రీనివాసన్, ఆర్ ఎం ఓ డా. ఎన్ రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్ ఎన్. శ్రీధర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** మండలంలోని రాజపుడి 33 కెవి ఫీడర్ఫీడర్ నందు చెట్లు నరికివేత మరియు మరమ్మత్తులు, ఏబీ స్విచ్ ఎరెక్షన్ కారణంగా శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్రరావు తెలిపారు. రాజపూడి, కొత్తూరు, మల్లిశాల, వెంగయమ్మాపురం, గోవిందపురం, కృష్ణాపురం, సీతారామపురం, జగ్గంపేట జే హెచ్ సి, బాలాజీ రైస్ మిల్ లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించాలన్నారు.

# గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎల్ పిఓ నాగలత



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 23:**సీతానగరం మండలంలోని సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయాన్ని గురువారంనాడు డి ఎల్ పి ఓ ఎమ్ .నాగలత ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించిన పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు .ఏ ఏ సమస్యలు ఎక్కువగా సచివాలయానికి వస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయంలో అందాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలన్నారు సచివాలయానికివచ్చే ఫిర్యాదుదారుల పట్లమర్యాదపూర్వకంగానడుచుకోవాలని సూచించారు. ఇంటి పన్నులు కుళాయి పన్నులు త్వరితగతిన వసూళ్లు చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని పంచాయతీ సచివాలయ సిబ్బందికి సూచించారు,

# సైబర్ మోసాల నివారణ పై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** జగ్గంపేట సహస్ర స్కూల్లో గురువారం సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను సీఐ వివరించారు. సైబర్ మోసాల నివారణకు ప్లకార్డులతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఎన్.నాగమణి, స్కూల్ కరస్పాండెంట్ మణికంఠ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ఇంచార్జ్ దుర్గాదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించిన తాహాసిల్దార్ టి. రాజేశ్వరరావు.



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 22:**ఆత్రేయపురం తాహాసిల్దార్ కార్యాలయంలో గురువారం బి ఎల్ ఓ లతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్ టి. రాజేశ్వరరావు. 15వ నేషనల్ ఓటర్స్ డే ఉత్సవాల లో భాగంగా ఓటర్ల నమోదు అధికారులతో తాహాసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు పొందడానికి అర్హులని, దూర ప్రాంతాల నుండి, వచ్చి ఇక్కడ స్థానికంగా నివసిస్తున్న వారిని గుర్తించి వారికి ఓటు ఇవ్వడం నకిలీ ఓట్లు తొలగించాలని పల్లు సూచనలు జారి చేశారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్ భావన



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23** :ప్రజాసమస్యల పరిష్కారం, పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన గురువారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు.నగరంలోని పీఆర్ కళాశాల రోడ్డులోని శాంతినివాస్ లాడ్జి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.రోడ్లపై చెత్త తొలగింపు,రహదారులు,డ్రెయిన్లు శుభ్రపరచడం,సిల్ట్ తొలగింపు పనులను పరిశీలించారు.చెత్త, మురుగునీరు నిలిచిపోకుండా చూడాలని,లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ పర్యటనలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఆదిత్య విద్యార్థులచే హ్యాండ్ రైటింగ్ మారథాన్



**ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటుకై 'ఆదిత్య' విద్యార్థుల వినూత్నప్రయత్నం**

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**కాకినాడ పట్టణంలో స్థానిక జెఎన్టీయూ ప్రాంగణంలో గురువారం ఆదిత్య విద్యార్థులచే హ్యాండ్ రైటింగ్ మారథాన్ ఘనంగా నిర్వహించారు.
ఆదిత్య విద్యార్థులు గత 6 సంవత్సరాలుగా తమ పాఠశాలల్లో కర్సివ్ హ్యాండ్ రైటింగ్లో శిక్షణ పొందుతూ అత్యుత్తమ చేతివ్రాత నైపుణ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఈ హ్యాండ్ రైటింగ్ శిక్షణ ద్వారా ఆదిత్య పాఠశాలల్లో చదువుతున్న 90 శాతం విద్యార్థులు తమ దస్తూరినిమెరుగుపరుచుకున్నారు. చేతివ్రాత పోటీల్లో జాతీయస్థాయి బహుమతులు,గుర్తింపు కూడా పొందారు.ఈ నైపుణ్యంతో ఈ సారి ఇండియా బుక్ రికార్డ్స్ లో చోటు పొందేందుకు వినూత్న ప్రయత్నం చేపట్టారు. జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, జాతీయ చేతివ్రాత దినోత్సవం పురస్కరించుకొని 2200కు పైగా ఆదిత్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ఆ మహనీయుని జీవిత చరిత్రను కర్సివ్ హ్యాండ్ రైటింగ్లో తమ స్వహస్తాలతో నిర్దేశిత సమయంలో (ఇవ్వబడిన 5 నిమిషాల కాలవ్యవధిలో) వ్రాయడం జరిగింది.ఆదిత్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి అధ్యక్షతన,ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి సమక్షంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఎగ్జిక్యూటివ్ దిలీప్ పాత్రో, సద్గురు అకాడమీ ఛైర్మన్ శ్రీ మహాలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి మూడో అదనపు జిల్లా జడ్జి పి. కమలాదేవి ముఖ్య అతిథిగా, జెఎన్టీయూకె ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ గౌరవ అతిథిగా,వర్ధమాన గాయకుడు కొండేపూడి యశస్వి ప్రత్యేక అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆదిత్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి మాట్లాడుతూ ఈ వినూత్న కార్యక్రమంలో ఆదిత్య విద్యార్థులు భాగస్వామ్యం కావడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఆదిత్య విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుని జీవిత చరిత్రను 2200లు పైగా ఆదిత్య విద్యార్థులు కలసి వ్రాయడమనేది చాలా గొప్ప విషయం అని అన్నారు. జిల్లా జడ్జి పి. కమలాదేవి మాట్లాడుతూ ఆదిత్య విద్యార్థులు చక్కని చేతివ్రాతతో అద్భుతమైన నైపుణ్యాభివృద్ధిని సాధించారన్నారు.జెఎన్టీయూ వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఇంతటి బృహత్తర కార్యక్రమానికి జెఎన్టీయూ వేదిక కావడం తమకు గర్వంగా ఉందన్నారు.కొండేపూడి యశస్వి మాట్లాడుతూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటుకై ఆదిత్య విద్యార్థులు చేసిన ఈ వినూత్న ప్రయత్నంఅభినందనీయమన్నారుతదనంతరం విద్యార్థులంతా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను తమ స్వహస్తాలతో కేవలం 5 నిమిషాలలో వ్రాయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఎగ్జిక్యూటివ్ దిలీప్ పాత్రో దగ్గరుండి పర్యవేక్షించారు. పర్యవేక్షణ అనంతరం ఆయన అన్నింటిని పరిశీలించి ఆదిత్య విద్యార్థుల ఈ ప్రయత్నం తనను విశేషంగా ఆకట్టుకుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అద్భుత చేతివ్రాత నైపుణ్యం దృష్ట్యా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు కల్పించినట్లు ప్రకటించారు. అనంతరం అందుకు సంబంధించిన మెడల్, సర్టిఫికేట్ ను ఆదిత్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ నల్లమిల్లి శృతిరెడ్డికి అందజేసారు. తదనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే ప్రశంసాపత్రాలు అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యార్థులతో పాటూ ఆదిత్య గ్రూప్ అఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొనడం జరిగింది.

# జెఎన్టియుకె ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**జెఎన్టియుకె ప్రాంగణంలో గురువారం ఉదయం 1970-1975 బ్యాచ్ ఈసిఈ విభాగం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అలూమ్ని ఆడిటోరియం నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులవతి ప్రొ.కెవిఎస్.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గౌరవ అతిథులుగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఐక్యూఏసి ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ. ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్, లీగల్ అఫైర్స్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ. ఎన్. బాలాజీ, ఈసిఈ విభాగాధిపతి డా. బి. లీలాకుమారిలు విచ్చేశారు. పూర్వ విద్యార్థులు ఏ.కె. దీక్షిత్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా కె. రాజేశ్వరరావు అతిథులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా సహకరించి మరింత అభివృద్ధి బాటలో పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. ఏ దేశంలో ఉన్నా తాము చదువుకున్న విద్యాసంస్థను గుర్తించుకుని విద్యార్థులకు తరగతులు, వర్క్షాప్లు, లెక్చర్లు ఇవ్వాలని సూచించారు. జెఎన్టియుకెలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా పూర్వ విద్యార్థులు కృషి చేయాలన్నారు.
ఈకార్యక్రమంలో భాగంగా మాజీ ప్రిన్సిపాల్ మరియు ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కైలాశరావును అతిథులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుడికి నివాళి



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ కే .కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డా.బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ ఇదే రోజును అధికారికంగా పరాక్రమ్ దివాస్ అని పిలుస్తారని తెలిపారు.భారత స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారని,అలాగే ఆయన ఇండియన్ నేషనల్ ఆర్మీ అధిపతి అని చెప్పారు.అటువంటి మహనీయుడు జయంతిని జరుపుకోవడం ఆనందదాయకం అని అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే కరుణ మాట్లాడుతూ 1897 జనవరి 23న కటక్ లో ప్రభావతీ దేవి, జానకి నాథ్ బోస్ దంపతుల తొమ్మిదవ సంతానంగా సుభాష్ చంద్రబోస్ జన్మించారు అని ఆమె అన్నారు. ఆయన 1933లో ది ఇండియన్ స్ట్రగుల్ అనే పుస్తకాన్ని రాశారు. స్వాతంత్రం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని స్థాపించాడు.ఆయనని నేతాజీ తో పాటు దేశ్ నాయక్ అని కూడా పిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. నాగ శ్రీకాంత్ ఎన్ఎస్ఎస్ కార్యనిర్వహణాధికారులు పి. సురేఖ దేవి, కే. నవ్య వాలంటీర్లు పాల్గొన్నారు.

# నగర బీజేపీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**కాకినాడ జగన్నాధపురం 23వ డివిజన్ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ముసల గంటి సురేష్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ గంగరాజు అధ్యక్షతన సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి కార్యక్రమాన్ని స్కూల్ పిల్లల సమక్షంలో నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి పార్టీ కాకినాడ జిల్లా నూతన అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని సుభాష్ చంద్రబోస్ ధైర్య సాహసాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని మిఠాయిలు పంచి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రౌతు నాగేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాథపల్లి శ్రీనివాసరాజు సంఘాని సత్యం మండల ప్రధాన కార్యదర్శి వంకా మాలతి పైడా రవీంద్ర సోడిశెట్టి రమేష్ బాబు,పెండెం బాబ్జి మేడా పర్వేశ్వరరావు, కాదా మూర్తి అనపర్తి వెంకటేష్ ఘంటసాల గోవింద్ గౌతు చిన్న దొడ్డి వీరేంద్ర సంగాడి నాగరాజు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో దేశభక్తి దినోత్సవం



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో దేశభక్తి దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను తరిమి కొట్టవచ్చని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో జరిగాయి.ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి పూలమాలవేసి నమస్కరించారు.ఈ సందర్భంగా సి.సత్యనారాయణ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పోరు బాటలో నడిచిన మహనీయుడు,ఎందరో భారత వీరులకు మార్గదర్శకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలను పెంచుకుంటూ, క్రమశిక్షణగా ఉంటూ,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు.
మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం, వారిని స్మరించడం మంచి సంప్రదాయమని,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు,ఐ గౌరీ ప్రియ,అధ్యాపకులు దివాకర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్లిష్ట పరిస్థితుల్లో లోకేష్ నాయకత్వం అమోఘం

- కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి"
- ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందిన నాయకుడు, మంత్రి నారా లోకేష్ అని కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి పేర్కొన్నారు.
వలసపాకలలోని తమ నివాసంలో
టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులమధ్య మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖామంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ...కుప్పంలో గత ఏడాది జనవరి 27న లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజక వర్గాలు,2028 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు పాదయాత్ర చేసి 3,132 కిలో మీటర్లు నడిచారన్నారు. అలుపనేది లేకుండా పాదయాత్ర లో అడుగడుగునా ప్రజల సమస్యలు వింటూ ప్రతీ ఒక్కరి సమస్యను నమోదు చేసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అక్రమ కేసులు బనాయించి అధినేత చంద్రబాబు ను అరెస్టు చేసినప్పుడు పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరిచి దిశానిర్దేశం చేసిన తీరు అమోఘమని కొనియాడారు.



ప్రజా దర్బార్ ద్వారా ఎన్నో సమస్యలు పరిస్కరిస్తున్నారని ప్రజాదర్బార్ ద్వారా మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి లోకేష్ యువ గళం పాదయాత్ర ముఖ్యకారణమని అన్నారు.పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నరని లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తెదేపా సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో కోటి కి పైగా సభ్యత్వాలు నమోదు చేసి వారందరికీ ఒకే ధపాలో బీమా ను క్లెయిమ్ చేయించి తండ్రికి తగ్గ తనయుడిగా తాతకు తగ్గ మనవడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఐటీ, విద్యా వ్యవస్థలో మార్పుకు శ్రీకారం చుట్టిన ఘనత లోకేష్ కి దక్కిందన్నారు. అనంతరం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన
ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎంఎల్సి ఎన్నికలపై అవగాహన సదస్సు, నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం,కేకు కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించిన తోట



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 23:**
పెద్దేవం గ్రామంలోని శ్రీ జి.ఎస్.రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం సాయంత్రం అల్పాహారం ఉప సర్పంచ్ తోట రామకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు పొంది పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ఎంఈఓ నెహ్రూ, ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్.నాగేంద్ర, గ్రామ పెద్దలు మానేపల్లి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ లబ్ధిదారుల సర్వే నిర్వహించాలి



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**టిడ్కో ఫస్ట్ ఫేజ్లో గృహాలు పొందిన లబ్ధిదారుల సర్వే చేపట్టాలని నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సూచించారు.గృహాలు పొందిన 1152 మందిలో ఎంత మంది లబ్ధిదారులు ఆ గృహాల్లో నివసిస్తున్నారు? అనే విషయంపై సమగ్ర సర్వే చేపట్టాలని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఆయన గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశమయ్యారు. లబ్ధిదారుల బయోమెట్రిక్ సర్వే సమగ్రంగా ఎలా చేపట్టాలనే విషయంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్వో శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కటకంశెట్టి బాబీ ఆద్వర్యం లో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 23 :**కాకినాడ రూరల్ స్పందన ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కో-కో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాకినాడ రూరల్ ఎంఎల్ఏ పంతం నానాజీ పాల్గొన్నారు.ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అనంతరం కేక్ ను కట్ చేసి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తే ఎన్నికల స్టంట్ అనుకుంటారు,కానీ పాదయాత్ర చేస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని , నారా లోకేష్ మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకుని పార్టీలో సముచిత స్థానం పొందారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తుల కొనుగోలు ద్వారా ఆర్థిక అభివృద్ధి

- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,జనవరి 23 :** ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అటవి ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వందన్ వికాస కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసి టెండర్ల ద్వారా అమ్మడం కొరకు టెండర్దారులతో, వెలుగు అధికారులతో, ఏపీఈపిడి సిఎల్ ఇంజనీర్ తో, హౌసింగ్ ఇంజనీర్ తో ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో వందన వికాస కేంద్రాల ద్వారా చింతపండు, జీడిపిక్కలు, పసుపు, జాఫరాలు కొనుగోలు చేసి వందన్ వికాస కేంద్రాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఏడు మండలాల్లో జీడిపిక్కలు 150 మెట్రికి టన్నులు, వై రామవరం మండలంలో 18 వేల కొండ చీపుర్లు, మారేడుమిల్లి మండలంలో 60 వేల కొండ చీపుర్లు, వై రామవరం మండలంలో 2 వేల కేజీల పసుపు, మారేడుమిల్లి మండలంలో 6 వేల కేజీల పసుపు, రంపచోడవరం మండలంలో మూడు వేల కేజీల చింతపండు, వై రామవరం మండలంలో 3 వేల కేజీల చింతపండు, మారేడుమిల్లి మండలంలో 27 వేల కేజీల జాఫరాలు కొనుగోలు చేయుటకు మా యొక్క లక్ష్మని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. చింతపండు, జీడిపిక్కలు వందన్ వికాస కేంద్రాల ద్వారా ప్రోసెస్ చేసి టెండర్ల ద్వారా అమ్మడం జరుగుతుందని అదేవిధంగా వచ్చిన ఆదాయాన్ని వందన వికాస కేంద్రాల సభ్యులు వారి కుటుంబ పోషణ కొరకు అందరికీ సమానంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ లోను అంగన్వాడి కేంద్రాలలో కరెంటు, త్రాగునీరు, మరుగుదొడ్లు లేని వాటిని గుర్తించి నివేదికల సమర్పించాలని అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేని వాటిని స్థలములు గుర్తించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి ఎస్. దేగలయ్య, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ ఐ.శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి,డిపిఎం అపర్ణ, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, తేనె టీగల శిక్షణదారులు శ్రీరామ్, హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఏపీ ఈపీడీసీఎల్, డిప్యూటీ ఇంజనీర్ మల్లికార్జున రావు, నవజీవన్ ఆర్గనైజేషన్ బి డి ఓ ఎం నాగేశ్వరరావు, అదేవిధంగా టెండర్దారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన విశ్వేశ్వరరావు రాకతో పార్టీ బలోపేతం: ఉపాధ్యక్షుడు ఉమ్మిడి.

బిక్కిన విశ్వేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాడు నియోజకవర్గం బిజెపి శ్రేణులు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 23:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బిక్కిన విశ్వేశ్వరరావు రాకతో పార్టీ బలోపేతం కానున్నదని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు అన్నారు. స్థానిక షిరిడి నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వెంకట్రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ తన కేడర్ ను బలోపేతం చేస్తుందని, దీనిలో భాగంగానే జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా బిక్కిన విశ్వేశ్వరరావును ఎంపిక చేసిందన్నారు. ఇప్పటివరకు బిజెపిని బలోపేతం చేసేందుకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో బూత్ లెవెల్ కమిటీల ఎన్నిక జరిగిందని అన్నారు. ఇప్పటికే బలం పుంజుకున్న బిజెపి అవసరం ప్రజలకు ఉందన్నారు. క్రమశిక్షణ కలిగిన బిజెపి క్యాడర్ శక్తి వంచన లేకుండా పనిచేస్తుందని అన్నారు. బలమైన సామాజిక వర్గం గల బిక్కిన రాకతో జిల్లాలో బిజెపి బలోపేతం కానుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల బిజెపి జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావును తనతో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గం బిజెపి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, అలాగే జిల్లాలో బిజెపి క్యాడర్ను మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఉమ్మడి వెంకటరావు తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మడి వెంకట్రావు తో పాటు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కర్రి ధర్మరాజు , హరే రామ్, ప్రత్తిపాడు మండలం అధ్యక్షులు ఊట వీరబాబు, బూత్ అధ్యక్షులు వీర వెంకట సత్యనారాయణ , బ్రహ్మాజీ , వెంకన్న , నానిపల్లి శ్రీనివాస్ గోపి, దొడ్డిపట్ల సుబ్బరాజు, ప్రతిపాడు మండల బిజెపి నాయకులు గోపు అబ్బులు, గుద్దటి వెంకటరమణ, కడారి నాగేశ్వరరావు, గోన, వీరబాబు, రమణ, నాగేశ్వరరావు, భాస్కర్ రావు, సూర్యనారాయణ, సతీష్ , కృష్ణ బాబు, ఆనంద్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# వెటర్నరీ ఎడి గా చెన్న కేశవులు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 23:**పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా ఈ.చెన్న కేశవులు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన నెల్లూరు జిల్లా కందుకూరు మండలంలో పనిచేశారు. పదోన్నతపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి ఎం. ధరం బాబు , తాళ్లపూడి మండలం వైద్యులు బాలాజీ శేఖర్, సిబ్బంది సోమేశ్వరరావు, రాటాలు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఏ హెచ్ లు చెన్న కేశవులును కలిసి అభినందనలు తెలిపారు.

# పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ సదస్సు



**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్,పెన్‌పవర్,జనవరి 23:** కాకినాడ స్థానిక సాలిపేట మునిసిపల్ గర్ల్స్ హై స్కూల్లో 2025 సంవత్సరానికి సంబంధించి గురువారం ఎంపీజే కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎండి హలీమ్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం సుబ్బలక్ష్మి అధ్యక్షతన పదోతగతి పరీక్షలు రాయు విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.మర్చిలో జరగనున్న ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు ఎలా రాయాలన్నదానిపై 282 మంది విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.ఈ మోటివేషన్ సదస్సు లో నేషనల్ మోటివేటర్ అబ్దుల్ అజీజ్, నారాయణ ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ షర్మీలా, జయహో సంస్థ ఉపాధ్యక్షులు ఆఖిల్ అలీ లు విద్యార్థులను తమదైన శైలి లో ఉత్తేజ పరుస్తూ లక్ష్యాలను చేరుకోవాలని ప్రేరేపించారు.ఎంపీజే అధ్యక్షులు హలీమ్ మాట్లాడుతూ పరీక్షలలో తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ కాలేజీ ల డైరెక్టర్ సూర్యనారాయణ విద్యార్థుల వ్యవహార శైలి ఎలా ఉండాలో వివరించారు.కాకినాడ అర్బన్ ప్రాంత విద్యాశాఖాధికారులు కె వి వి సత్యనారాయణ, సిహెచ్ రవి లు మాట్లాడుతూ ఈ 45 రోజులు టి వి లకు, మొబైల్ ఫోన్ లకు దూరముగా ఉంటూ చదువు పై శ్రద్ధ చూపించాలని సూచించారు. ఇటు పాఠశాల కు, అటు తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు.పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్పర్సన్ బషీరా సుల్తానా మాట్లాడుతూ ఉత్తీర్ణత శాతము పెంచి స్కూల్ గౌరవ ప్రతిష్టతలను పెంచాలని సూచించారు.అనంతరం నేషనల్ మోటివేటర్ ఎండి అబ్దుల్ అజీజ్ ను ఘనంగా సన్మానించారు.తరువాత జాతీయ గీతము తో ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమం లో ఎంపీజే సభ్యులు అబ్దుల్లా, సాహెరా, తులసి ప్రకాష్, నాయని రాజు, పేరెంట్స్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల్లో యువజంట వినూత్నప్రసారం





**రావులపాలెం పెన్ పవర్ జనవరి 23:** డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట టోల్ ప్లాజా ఆధ్వర్యంలో గురు వారం 36వ జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా త్వరలో ఒకటి కాబోతున్న యువ జంట రావులపాలెం కి చెందిన శ్యామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేతలు యువ ఇంద్రజాలికులు ఫిజియోథెరపీ డాక్టర్ మోహిత్ డాక్టర్ సీతలు గంతలు కట్టుకుని వినీత్న రీతిలో బ్లైండ్ ఫోల్డ్ ర్యాలీని ఈతకోట నుండి రావులపాలెం పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. ముందుగా ఈతకోట టోల్ ప్లాజా వద్ద ప్రాజెక్ట్ మేనేజర్ కె. బాలసుబ్రమణ్యం టోల్గేట్ మేనేజర్ కర్రి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి మోహిత్ సీత ల కళ్ళ పై కరాచీ నూక వేసి కళ్ళకు గంతలు గట్టి పైన హెల్మెట్ ధరింప చేసారు. అనంతరం వీరు టోల్ ప్లాజా దగ్గర నుండి నేషనల్ హైవే పై బండి నడుపుకుంటూ రోడ్డు నియమాలు పాటించడం ద్వారా మన ప్రాణాలు మనమే కాపాడుకుందాం అనే నినాదంతో రావులపాలెం పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అనంతరం సీఐ సుధాకర్ బాబు వీళ్ళ బ్లైండ్ ఫోల్డ్ ను విప్పి మోహిత్ సీతలను సత్కరించి నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అందరూ రోడ్ నియామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాస్కర్ హొటల్ అధినేత గొలుగూరి ఆది రెడ్డి ప్రముఖ ఇంద్రజాలికుడు శ్యామ్ జాదుగర్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ విజన్ ఉన్న నాయకుడు - ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 23:**రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విజన్ ఉన్న నాయకుడు అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కొనియాడారు.లోకేష్ పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకేష్ ఉన్నత విద్యను అభ్యసించిన ఒక గొప్ప నాయకుడిగా అభివర్ణించారు.తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాటలో పయనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు.ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉండడం వలన రాష్ట్రంలోని విద్య వ్యవస్థలో ఎన్నో వినూత్నమైన మార్పులను తీసుకువచ్చి నూతన వరవడులు సృష్టిస్తున్నారని అన్నారు.అటువంటి వ్యక్తికి ప్రజల దీవెనలు ఎంత అవసరమని, ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అలాగే నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంతో పాటు నియోజకవర్గంలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల ,ద్వారకాతిరుమల మండలాల్లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివే విద్యార్థులకు జియోమెట్రీ బాక్సులతో పాటు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఆయా గ్రామాలలో ఉన్న నాయకులు పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు.ద్వారకా తిరుమల మండలంలో ఉన్న సాంఘిక గురుకుల పాఠశాలలో విద్యార్థులు లోకేష్ మాస్కులను ధరించి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజుతో దిగిన సెల్ఫీ సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది.

# రాష్ట్ర భవిషత్తు కోసం కృషి చేస్తున్న లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బండారు



కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**రావులపాలెం పెన్ పవర్ జనవరి 23:**రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద గురు వారం రాష్ట్ర మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కార్యకర్తల మధ్య భారీ కేక్ కటింగ్ చేసి వృద్ధులకు దుప్పట్లు,పళ్లు పంపిణీ చేశారు. అనంతరం రావులపాలెం హైస్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రావులపాలెం శుభోదయం అంధుల హాస్టల్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే కాదు యావత్తు దేశంలోని తెలుగు ప్రజలు యువతకు స్ఫూర్తి దాయకుడు నారా లోకేష్ అని అన్నారుగతంలో మంత్రిగా పని చేసిన లోకేష్ తన శాఖలో వినూత్న మార్పులు తెచ్చి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు.అనంతరం పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో పార్టీ బాధ్యతలు భుజాన వేసుకుని యువగళం పాదయాత్రతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిన లోకేష్ యువతకు భరోసా కల్పించారని గుర్తు చేశారు.నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి చేస్తూ నేడు దావోస్ లో పెట్టుబడుల కోసం వేట సాగిస్తున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మానవ వనరుల అభివృద్ధి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్,రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు కార్యక్రమంలోఆకుల రామకృష్ణ,గుత్తుల పట్టాభి రామారావు,చిలువూరి సతీష్ రాజు, పెర్చర్ల పుల్లం రాజు వర్మ,బండారు సంజీవ్,కేతా శ్రీనివాస్ పాల్గొన్నారు.


# పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రయారిటీ గ్రామాలకు తక్షణమే ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని

-నిర్వాసితులకు సిపిఎం పార్టీ అండ



**కూనవరం,పెన్ పవర్,జనవరి 23.**పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రయారిటీ గ్రామాలకు తక్షణం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలంటూ మండలంలోని సిపిఎం కార్యాలయం నందు తలగానీ నాగరాజు అధ్యక్షన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బోర్రయ్య మాట్లాడుతూ మండలంలోని ముంపు ప్రయారిటీ గ్రామాలకు తక్షణమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని,గ్రామసభల పేరుతో ప్రభుత్వ అధికారులు సర్వం త్యాగం చేస్తున్న ప్రజలను గందరగోళానికి గురిచేస్తూ నిర్వాసితుల ప్రజల మధ్య బేదభిప్రాయాలు కలిగే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విధానానికి స్వస్తి పలికి ప్రతి నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఉన్నత అధికారులు గ్రామ సభలు తర్వాత గతిన పూర్తి చేసి నిర్వాసితులకు చట్ట ప్రకారం మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని కోరారు.ఏ ఒక్క నిర్వాసితుడు నష్టపోకుండా న్యాయం జరిగే వరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు.నిర్వాసితులందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం నుండి మనకు న్యాయంగా రావలసిన ప్యాకేజీ కొరకు ఉద్యమించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి, ఎంపిటిసి కే జయసుధ, తాలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సుబ్బరాయుడుని కలిసిన జనసేన నాయకులు




**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 23:**రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడి ని నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం జనసేన పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు ఆధ్వర్యంలో జనసేన నాయకులు నరసాపురంలో సుబ్బారాయుడు ఇంటి వద్ద కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టారని కష్టించి పనిచేసే పదవికి వన్నె తెస్తానన్నారు.రాష్ట్రంలోని కాపుల, జనసేన నాయకులు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని కాపుల స్థితిగతులు, జనసేన పార్టీ పరిస్థితి వంటి వాటి గురించి కొద్దిసేపు చర్చించినట్లు నాగరాజు తెలిపారు. సర్పంచ్ వెంట జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు రుద్ర శ్రీనివాస్, నల్లజర్ల మండల పార్టీ ఉపాధ్యక్షుడు పెనుమాక కిషోర్ బాబు, గొలగ బత్తుల నాగబాబు తదితరులు ఉన్నారు.

## ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 23:**తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి,యువ నాయకుడు, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఆలమూరు మండలం కలవచర్ల లో గురువారం ఘనంగా నిర్వహించారు.కలవచర్ల సర్పంచ్ వడ్డి వెంకన్న అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యువ నేత లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. సర్పంచ్ వెంకన్న, ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు లు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏవిధంగా రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్నారో, నారా లోకేష్ కూడా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని,విద్యారంగాన్ని అభివృద్ధి పరిచి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించేలా ఐటి రంగాన్ని అభివృద్ధి పరుస్తున్న యువ నాయకుడు లోకేష్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత - సర్పంచ్ నాగరాజు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 23:**గ్రామ అభివృద్ధి తన ప్రధాన అధ్యాయంగా పనిచేస్తున్నట్లు నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు అన్నారు. గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న మురికినీటి కాలువల నిర్మాణానికి సర్పంచ్ నాగరాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దీర్ఘకాలికంగా మురికి నీటి కాలువ సమస్యలు పెనవేసుకున్నాయి అన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గతంలో ఏర్పాటు చేసిన మురికి నీటి కాలువలను పూడిక తీయడం అవసరమైన చోట్ల తూరలు ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా మరికొన్నిచోట్ల మురుగనీటి కాలువ నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. గ్రామ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట జనసేన నాయకులు రుద్ర శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా యువ మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**పెనుమంత్ర(ఆచంట), పెన్ పవర్, జనవరి 23:**టిడిపి జాతీయ కార్యదర్శి ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో కేంద్ర ఉక్కు పరిశ్రమ భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. గురువారం సాయంత్రం

ఆచంట మండలం ఆచంట వేమవరంలో కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు పరిశ్రమ భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ. రాష్ట్రాన్ని విద్యారంగంలో ,ఐటీ రంగంలో నూతన పోకడలతో ముందుకు నడిపిస్తున్న యువ మంత్రి నారా లోకేష్ రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని దక్కించుకోవాలని కోరారు. మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో వాటికి ప్రాధాన్యతీస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాడు సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, ఆచంట నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ రుద్రరాజు వెంకటరామరాజు, బిజెపి ఆచంట నియోజకవర్గం కన్వీనర్ కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, దొంగ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడు కలు



**- టిడిపి,జనసేన,బిజెపి,పార్టీల నాయకులు కార్యకర్తలు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.23:**తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ,మానవ వనరుల శాఖ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు మండలంలోని రేఖపల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఎన్డీయే కూటమి నాయకులు,మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు,టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,మండల కార్యదర్శి బురక కన్నారావు,మాజీ ప్రజా ప్రతి నిధులు,కూటమి పార్టీ కార్యకర్తలు,అభిమానులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం జై లోకేష్ బాబు జై జై లోకేష్ బాబు అంటూ నాయకులు కార్యకర్తలు అభిమానులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాటలో నడుస్తూ యువ గళం పాదయాత్రలు మార్పు కోసం 226 రోజులూ,3,132 కీ.మీ. పాదయాత్రతో ప్రజల కోసం నిరంతరం కృషిచేసి,విజయం సాధించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు అంటూ కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు అకొజు భాగ్యలక్ష్మి,ఐటీడీపీ కన్వీనర్ ముత్యాల సిద్దు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్,నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశరావు,మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,ముత్యాల రమేష్, దేవస్థానం చైర్మన్ బొర్రా ఆదినారాయణ,బూత్ కన్వీనర్ ఆకోజు రంగాచారి,జనసేన పార్టీ కోట్ల మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బురక సారయ్య,వీర్ల శ్రీను,యూత్ నాయకులు పెట్టా శివ,ముసురు రామారావు,నాలారపు దుర్గారావు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మూడువేలు ఆర్థిక సహాయం అందజేత




**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.23:**మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామానికి చెందిన సున్నం వెంకటరమయ్య మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్, గురువారం ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో సున్నం వెంకటరమయ్య కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు మాట్లాడుతూ వి.ఆర్.పురం కూనవరం,చింతూరు,ఎటపాక మండలాలో పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎవరైనా మృతి చెందినట్లేయితే నేను ఉన్నాను. అంటూ మానవతాధృపంతో చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,ఆర్థిక సహాయం అందజేస్తున్నారని,కొనియాడారు.సున్నం వెంకటరమయ్య కుటుంబ సభ్యులుజమాల్ ఖాన్,కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల చంద్రశేఖర్, సర్ఫరాజు,మల్లిఖార్జునరావు,సిద్దు,శేఖర్,అది,గొంది చంద్రయ్య,మోదుగు వెంకన్న బాబు,గడ్డం కృపారావు,బొర్రా నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: జిఎస్ఎన్. రాజు





**పెనుమంత్ర(పోడూరు), పెన్ పవర్, జనవరి -23:**
పల్లెలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దటమే తెదేపా జనసేన భాజపా కూటమి ప్రభుత్వం ముఖ్య ధ్యేయం అని టిడిపి మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు.
పోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో వేడంగి పాలెంలో అంతర్గత సిసి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వేడంగి సర్పంచి సర్పంచి చెల్లబోయిన పద్మ శారద భూమి పూజలో పాల్గొన్నారు. టిడిపి నాయకులు మేడిశెట్టి బుజ్జి, గుడాల వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కోటి మధుసూదనరావు, మీసాల సత్యనారాయణ, లంకలపల్లి ప్రసాద్, గుడాల నారాయణరావు తదితర నాయకులు హాజరై మాట్లాడారు, గత ఐదు ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి పనులను చేసిందే లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు టిడిపి, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు





**గోపాలపురం ,పెన్ పవర్, జనవరి 23:**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గోపాలపురం మండల వ్యాప్తంగా గురువారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో పదోవ తరగతి, ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సమకూర్చిన విద్యా సామాగ్రి అయిన పెన్నులు, ప్యాడ్ లు, జియో మెట్రిక్ బాక్స్ లు, తదితర వస్తువులు నాయకులు విద్యార్థులకు అందజేశారు. చిట్యాల జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన యాబై ఏడు మంది విద్యార్థులకు ఆ గ్రామ సీనియర్ టిడిపి నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు గద్దె హరిబాబు, గ్రామ సర్పంచ్ నూతంగి సరోజినీ తనయుడు టిడిపి యువ నాయకుడు నూతంగి దొరబాబు చేతుల మీదగా విద్య సామాగ్రి అందజేశారు. అలాగే గోపాలపురం హైస్కూల్లో 168 ,మందికి హుకుంపేట పాఠశాలలో 23 మందికి , జగన్నాధపురం 46, కొవ్వూరు పాడు 95, రాజ్యం పాలెం 159, రేగులకుంట 39, వాదాలకుండా 38, భీములు 33 అలాగే గోపాలపురం గ్రామ శివారులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు విద్య సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో టిడిపి నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జ్యేష్ట శ్రీధర్, బురెడ్డి వాసు, ఈలి శరత్ బాబు, కూనపోము ప్రసాద్, కుందుల నారాయణరావు, శ్రీను పంపిణీ చేశారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**పెనుమంత్ర(పెనుగొండ ),పెన్ పవర్, జనవరి-23:**మండల కేంద్రం పెనుగొండలో రాష్ట్రమంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామల సొని, పెనుగొండ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు కటికి రెడ్డి నానాజీ, వేంద్ర రాము, రొక్కాల సురేష్, కౌరు శ్రీను, వేంద్ర మురళి, చింతలపూడి రాంబాబు, నూలి గణేష్, తుమ్మలపల్లి రవి, మల్లుల అప్పారావు, పెచ్చెట్టి నాగరాజు, షేక్ సుజీయాయుద్ధిన్ షేక్, బాబ్జి, చీకట్ల స్టాలిన్, పలివెల జాకొబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పితాని సమక్షంలో ఆచంట రజకులు టిడిపిలో చేరిక



**పెనుమంత్ర(ఆచంట), పెన్ పవర్, జనవరి 23:**
ఆచంటలో రజక సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సమక్షంలో చేరారు. గురువారం ఉదయం పోడూరు మండలం కుమ్ము చిక్కాల క్యాంపు కార్యాలయంలో పితాని సత్యనారాయణ టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి స్వాగతించారు. రజక సంఘం నాయకుడువద్దిపర్తి అంజిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలనలో మంచి ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందని బిసి కులవృత్తులకు తెలుగుదేశం పార్టీలో ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు కులవృత్తులకు పూర్వవైవంతిస్తుందని అన్నారు. దీంతోనే రజకులంతా టిడిపిలో చేరామని చెప్పారు. టిడిపిలో చేరిన వారిలో కొత్తపల్లి నాగేశ్వరరావు, యలమంచిలి అప్పారావు, చల్లపల్లి నరసన్న ,చల్లపల్లి వెంకటరావు ,చల్లపల్లి రాధాకృష్ణ, కొత్తపల్లి నాగేశ్వరరావు ,పండురి లక్ష్మణ్ ,కొత్తపల్లి రామకృష్ణ, కొత్తపల్లి పుల్లారావు, పండూరి శ్రీను, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, చల్లపల్లి ఏడుకొండలు ,చల్లపల్లి వెంకటేశ్వరరావు, చల్లపల్లి సాంబశివ, యలమంచిలి చిన్నయ్య తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీరాములు, వాటర్ డిస్ట్రిబ్యూటరీ సంఘం చైర్మన్ తమ్మినీడి రామకృష్ణ ప్రసాద్, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు నెక్కంటి ప్రభాకర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెనుమంత్ర( పోడూరు), పెన్ పవర్ జనవరి -23:**పోడూరు మండలం 33/11 కేవీ పెనుమథం సబ్ స్టేషన్ పరిధిలో పెనుమథం ఫీడర్, 11 కేవీ గుమ్ములూరు ఫీడెర్ 11 కేవీ వాటర్ వర్క్స్ ఫీడర్స్ లైన్ పై మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు తొలగించేందుకు పెనుమదం,గుమ్ములూరు, పైడవా, వద్దిపర్రు అప్పన్నచెరువు గ్రామాలకు శుక్రవారం ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని విద్యుత్ శాఖ ఈఈ కె.మధు కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 2జి వినియోగదారుల బాధలు పట్టవా?

**బిఎస్ఎన్ఎల్ తీరుపై ఎంపీపీ బడుగు రమేష్ ఫైర్**

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 23:**బిఎస్ఎన్ఎల్ అధికారులు హఠాత్తుగా ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ 2జి సేవలు నిలిపివేయడంపై సర్వత్ర వినియోగదారులలో నిరసన వ్యక్తం అవుతుంది. ఈ మేరకు కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు బిఎస్ఎన్ఎల్ అధికారుల తీరుపై విచారం వ్యక్తం చేశారు. ఏజెన్సీలో నిరుపేదలంతా తమ అవసరాలపై కీప్యాడ్ ఫోన్లను వినియోగిస్తూ, బిఎస్ఎన్ఎల్ 2జి సిమ్ లనే కొనుగోలు చేసుకుని వాడుకుంటున్నారన్నారు. వారికి ప్రస్తుతం 4జి 5జి సేవలు వినియోగించుకునేంత పరిజ్ఞానం, ఆర్థిక స్తోమత లేదన్నారు. హఠాత్తుగా పూజి సేవలు నిలిపియడంతో వారంతా సమాచార రాకపోకలు నిలిచిపోయి అవస్థ పడుతున్నారు అన్నారు. తాను ఇటీవల బిఎస్ఎన్ఎల్ జిఎం కు ఫోన్ చేయగా, 4జి సేవలతో పాటు, ఏజెన్సీలో 2జీ సేవలు కూడా కొనసాగిస్తామని చెప్పి, పది రోజుల వ్యవధిలో 2జి సేవలు పూర్తిగా నిలిపివేయడం విస్మయం కలిగిస్తోందన్నారు. అలాగే ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ సేవలు అరకొరగానే ఉన్నాయని, తరచూ సాంకేతిక లోపంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దీనిని అధికారులు సరిచేయాలని ఎంపీపీ కోరారు.

# రామచంద్రపురంలో 200 మంది కి అన్నదానం, వస్త్ర దానం



**కె గంగవరం పెన్ పవర్ జనవరి 23 :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా అన్నదానం, వస్త్రదానం జరిగింది. గురువారం రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణమండపంలో అనాధ శరణాయాలల్లో ఉన్న వృద్ధులు, అనాధలకు, అలాగే పారిశుద్ధ్య కార్మికులు 200 మందికి కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వి వి ఎస్ ఎస్ చౌదరి (యండగండి చౌదరి) సౌజన్యంతో ఏర్పాటుచేసిన వస్త్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. పేదరికం లేని సమాజం దిశగా కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పాలనలో మంత్రి లోకేష్ తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. సుమారు 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పార్టీకు జవసత్వాలు అందించారని కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా తనదైన శైలిలో పాలనపై పట్టు సాధించి పెను మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మరోపక్క రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు పెట్టు బడులు వచ్చే విధంగా కృషి చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఆరు మాసాల్లో గుంతలు లేని రోడ్లు నిర్మించామని మంత్రి సుభాష్ వెల్లడించారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు, పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమం చేశారు. సేవా భావంతో అన్నదానం, వస్త్రధానముకు సహకరించిన యండగండి చౌదరిని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం







**పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన :: ఎమ్మెల్యే బండారు**

**రావులపాలెం పెన్ పవర్ జనవరి 23:** పాడిరైతులకు అండగా తెలుగుదేశం,జనసేన,భాజపా ఎన్డీయే ప్రభుత్వం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు అన్నారు .రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో గురు వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అందులో భాగంగా పశువులకు ఈ నెల 31 వ తేదీ వరకు ఈ పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ఉచిత పశు వైద్య శిబిరాలు,నట్టల నివారణ కార్యక్రమం,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,అవగాహనా సదస్సులు,పశుపోషకుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు,గోకులం షెడ్ల ఏర్పాటు,బహువార్షిక పశుగ్రాసాల సాగు,సంచార పశుఆరోగ్య సేవా వాహనాలు,పశు భీమా పథకం,పశుపోషకులకు నాణ్యమైన ఇన్ పుట్స్ సరఫరా,పశు కిసాన్ క్రెడిట్ కార్డు,లింగ నిర్ధారిత వీర్యం,పిండ మార్పిడి పరిజ్ఞానం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు.నియోజకవర్గంలో పాడి రైతులంతా ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం పాడి రైతులకు ఉచిత మందులను ఎమ్మెల్యే సత్యానందరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానానికి 10 వీల్ చైర్లు బహుకరణ






**అన్నవరం, పెన్ పవర్, జనవరి 23 :** కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానానికి దాతలు 10 వీల్ చైర్ లను గురువారం అందించారు. జిల్లా కేంద్రమైన కాకినాడలోని వికలాంగ లింగమార్పిడి మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా మేనేజర్ ఈ వీల్ చైర్ లను దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సుబ్బారావు సమక్షంలో అందజేశారు. కొండపైకి నిత్యం స్వామి వారి దర్శనార్థం చాలామంది వికలాంగులు వృద్ధులు వస్తున్న నేపథ్యంలో వీటిని దేవస్థానానికి అందించడం చాలా హర్షించదగ్గ విషయమని ఈవో సుబ్బారావు దాతలను అభినందించారు. సహాయ కార్య నిర్వహణ అధికారి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

సత్యదేవుని సన్నిధిలో జగ్గంపేట ఎమ్మెల్యే ..

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం గురువారం రత్నగిరికి విచ్చేశారు. ఈయనకు దేవస్థానం ఈవో సుబ్బారావు తో పాటు ఆలయ అధికారులు కొండలరావు, సహాయ కార్య నిర్వహణ అధికారి కృష్ణారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం నెహ్రూ కి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. నెహ్రూ వెంట పలువురు టిడిపి జనసేన కార్యకర్తలు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు చేస్తున్న అధికారులు






**- గిరిజన రైతుల ఆనందానికి అవధులులేవు**

**- మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.23:** పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు.గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.మండలంలోని పెదమట్టపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులు నిలిపి వేయడం జరిగింది.మండల పరిధిలోని చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చి కొనే నాదుడు లేక దిక్కు తోచని పరిస్థితిలో అక్కడే ధాన్యం బస్తాలను కుప్పలుగా పేర్చి ఎదురుచూస్తున్నారు.ఈ విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ వెంటనే స్పందించి పార్టీ నాయకత్వం ద్వారా సంబంధిత రైతులను సమీకరించి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిన్న ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది.గురువారం స్పందించిన అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రం తెరిచి అక్కడకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.ధాన్యం అమ్ముకుంటున్న రైతులు వారి సమస్య పరిష్కారం అవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని,ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు





**గాజువాక :పెన్ పవర్, జనవరి 23:** ఐటీ మరియు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు 73వ వార్డులో గాజువాక తెలుగుయువత అధ్యక్షుడు బలగ.బాలునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి లోకేష్ పుట్టిన రోజు పురస్కరించుకొని వార్డులో పేద మహిళలు వృద్దులకు చీరలు పంపిణి జరిగింది ఈ సందర్బంగా బాలు నాయుడు మాట్లాడుతూ ఒక డైనమిక్ యువ నాయకుడి చేతులో తెలుగుదేశం పార్టీ భవిషత్తు బలంగా ఉందని , తన యువ గళం పాదయాత్ర తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చివేశారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో 73 వార్డు అధ్యక్షుడు గోలగాని రమణ, సీనియర్ నాయకులూ మొల్లి ప్రకాష్ ,పంపన శ్రీను , ముత్యాలమ్మ , కురందాస్ కృష్ణ , అజయ్ కుమార్ , నాగిరెడ్డి నరసింహం, పీర్ బాబా , అప్పారావు , పెంటరావు ,గార గోపి , లక్ష్మి నారాయణ , బగ్గు రాజారావు కొలగాని శ్రీను , శివ , సోమి నాయుడు , తీగల నెహ్రు , మహిళా నాయకురాళ్లు వరలక్ష్మి , జ్యోతి , ప్రమీల , రాణి ,సత్యప్రియా, ఈశ్వరి అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ..

# తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 23** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

జివియంసి 76 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ యువగళంతో తెలుగు రాష్ట్రంలో చెరగని ముద్ర వేసుకున్న యువ నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, మంత్రిగా చేస్తున్న సేవలు మరువలేనివి అన్నారు. రాజకీయాలలో తండ్రికి తగ్గ తనయుడిగా అడుగడుగునా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజలకు చేరువు గా ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. కోటి సభ్యత్వాలు దాటిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని దీనిలో ప్రధాన పాత్ర పోషించిన నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ కుటుంబం తరపున జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాసెట్టి అప్పారావు, సుదర్శన్, కూన వెంకట్రావు, పీత రమణ, జిత్తుక రాజు, వియ్యపు వెంకన్న, ఉగ్రం, చంద్రమ్మ, మీరా బాయ్, రాజా, సరస్వతి, నాగమణి, నాయుడు, రమేష్, దుర్గారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తది తరులు పాల్గొన్నారు.

# ఆడాకుల, కించిలిలలో పశు వైద్య శిబిరాలు



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 23:** మండలంలోని ఆడాకుల, కించిలి గ్రామాలలో గురువారం పశు వైద్యాధికారి డా. కె రాజేష్ కుమార్ అధ్వర్యంలో "పశు ఆరోగ్య శిభిరాలు" ని ఏర్పాటు చేశారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో 50 అనారోగ్య పశువులకు వైద్యం అందించారు. గర్భ కోశ వ్యాధులకు నివారణ మందులు, చూలు తనిఖీలు నిర్వహించారు. అలాగే 200 పెద్ద పశువులు, 64 పెయ్యలు , 210 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతర%శీ% మండల పశు వైద్యాధికారి డా.' కె.రాజేష్ కుమార్ గ్రామ రైతులతో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ- ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలు గురించి తెలియజేసారు . ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డి శ్రీనివాస్, ఏ హెచ్ ఏ లు వెంకటరమణ, శివ కుమార్ , ఈశ్వర్ రావు, శ్రీను,గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# టీడీపీ గూటికి మోహన్ బాబు



**తిరుపతి, జనవరి 23, పెన్ పవర్:** చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు మోహన్‌బాబు విద్యాసంస్థల ముందు వెలిసిన ఫ్లెక్సీలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎంబీయూ ముందు తాజాగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫ్లెక్సీలు సినిమా సెట్టింగులని తలపిస్తున్నాయి. గతంలో అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన బాలకృష్ణ ఫ్లెక్సీలను ఎంబీయూ సిబ్బంది తొలగించారు. ఇప్పుడు పాతమిత్రుడితో మోహన్‌బాబు దిగిన ఫొటోలతో పెద్దపెద్ద ఫ్లెక్సీలు అక్కడ ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారిందిమంచు మోహన్ బాబు కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇప్పటికే తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్న ఆయన తనయుడు మంచు మనోజ్.. హైదరాబాద్ లోని ఇంటికి వెళ్లిన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత తాజాగా సంక్రాంతి సందర్భంగా మోహన్ బాబు తల్లి తండ్రుల సమాధుల్ని దర్శించుకునే పేరుతో మనోజ్ మరో రచ్చకు తెరదీశారు. దానికి సంబంధించి ఇరువర్గాలపై హైదరాబాద్, చంద్రగిరిల్లో కేసులు మోదు అయ్యాయి. మొత్తానికి మంచు ఫ్యామిలీ విభేదాలు డెయిలీ సీరియల్‌లా కొనసాగుతూనే ఉన్నాయఆ విభేదాలను పక్కన పెడితే సంక్రాంతి వేళ తన ఎంబీ యూనివర్సిటీ వద్ద మోహన్ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పోస్టర్లు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి. వర్సిటీ ఆవరణలో చంద్రబాబుతో కలిసి ఉన్న డిజిటల్ బోర్డులను ,ఫ్లెక్సీలను మోహన్ బాబు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించడం, దానికి తోడు కుమారుడు విష్ణు సైతం నారా లోకేష్ తో ఉన్న ఫోటోలతో ఫ్లెక్సీలు వేయించడం పొలిటికల్‌గా హీట్ రేపుతోంది. అసలు కొన్నాళ్ళుగా మోహన్ బాబు.. పొలిటికల్‌గా ఏ రూట్ వెళ్ళాలో తెలియక మౌనంగా ఉన్నారనే చర్చ జోరుగా సాగుతున్న సమయంలో ఈ ఫ్లెక్సీలతో ఆయన అందరి అటెన్షన్ తనవైపు తిప్పుకున్నారుఒకప్పుడు టీడీపీలో యాక్టివ్ గా ఉన్న మంచు భక్తవత్సలం నాయుడు 1995 నుంచి 2001 వరకు రాజ్యసభ సభ్యుడిగా కూడా పని చేశారు. 2019 ఎన్నికల సమయానికి వైసీపీకి జై కొట్టారు. చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. దానికి తోడు మోహన్‌బాబు, మంచు విష్ణులు తన విద్యా సంస్థలలో ఉన్న విద్యార్థుల ఓట్లను నమోదు చేయించి మరీ వైసిపి ఓట్లు వేయించారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి నామినేషన్ రోజు రహదారిని దిగ్బంధం చేసి మరీ నామినేషన్ కార్యక్రమం పెయిల్యూర్ చేయించడానికి ప్రయత్నము చేసాడనే విమర్శలున్నాయి. చంద్రబాబును ఓడించడమే లక్ష్యంగా వైసీపీకి సపోర్ట్ చేశారు.స్వయంగా జగన్ సొంత బాబాయ్ కుతురు విరానికారెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్న మంచు విష్ణు, తండ్రితో కలిసి వైసీపీ కోసం బానే కష్టపడ్డారు కానీ 2019 ఎన్నికల తరువాత.. ఎక్కడ లెక్కలు తేడా వచ్చాయో కాని వైసీపీతో టచ్ మీ నాట్ అన్నట్లుగానే వ్యవహరిస్తూ వస్తున్నారు. అప్పట్లో సినిమా ఇండస్ట్రీ సమస్యల విషయంలోనూ ప్రభుత్వంతో ఆయన చర్చలు జరిపింది లేదు. అయితే మా అసోసియేషన్ ఎన్నికల్లో వైసీపీ మద్దతుతోనే మంచు విష్ణు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నది ప్రత్యర్థి వర్గం ఆరోపణ..వైసీపీ అధికారంలోకి రాగానే.. మోహన్ బాబుకు టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ ఇస్తారనే ప్రచారం సాగింది. ఆ తరువాత ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి ఇస్తారనే వాదన వినిపించింది. అయితే ఎటువంటి పదవులూ దక్క లేదు. టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు తన విద్యాసంస్థకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు చెల్లించలేదని మోహన్‌బాబు ధర్నాలు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబెర్స్ మెంట్ పాత బకాయిలు పూర్తి స్థాయిలో విడుదల కాకపోయినా నోరు పెదపలేకపోయారు. అలా ఏ విధంగానూ అల్లుడు వరుసయ్యే జగన్ న్యాయం చేయకపోవడంతో గత ఎన్నికలలో ముందు నుండే వైసీపీ పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యారు. సరిగ్గా చెప్పాలంటే వైసీపీతో ఆయన తెగతెంపులు చేసుకున్నారనే టాక్ నడుస్తూ వచ్చిందిప్రస్తుతం మోహన్ బాబు తన కుమారుడు మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ మూవీ కన్నప్ప నిర్మాణ పనులు చూసుకుంటున్నారు. మరోవైపు కుటుంబ విభేదాలు తారాస్థాయికి చేరి.. రెండు రాష్ట్రాలలో నమోదవుతున్న కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నికల ముందు తన పేరు ఎవరు వాడుకోవద్దు అంటూ మోహన్ బాబు లేఖ విడుదల చేశారు. ఏదో తాను పిలుపు ఇస్తే బోల్డు ఓట్లు పడిపోతాయన్నట్లు ఆయన అలా లెటర్ రాయడం పలు విమర్శలకు దారి తీసింది.అయితే ఎన్నికల తర్వాత ఇప్పుడు ఉన్నట్టుండి సంక్రాంతి సందర్భంగా చంద్రబాబు, లోకేష్‌లతో కలిసి దిగిన ఫోటోలతో ఫ్లెక్సీలను, డిజిటల్ బోర్డులను తండ్రి కొడుకులు ఏర్పాటు చేయడం పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇక మరో కుమారుడు మంచు మనోజ్ అయితే నేరుగా నారావారిపల్లి కెళ్ళి చంద్రబాబు ఇంట్లో నారా లోకేష్‌ని కుటుంబ సమేతంగా కలిసి వచ్చారు. అయితే 2014 నుంచే మంచు మనోజ్ టీడీపీ నేతలతోను, నారా లోకేష్, జనసేన పార్టీతోను మంచి సంబంధాలనే కలిగి ఉన్నారు.గత ఎన్నికల సమయంలోనూ మోహన్ బాబు విష్ణు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా మౌనంగానే ఉండిపోయారు. ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ చెల్లెలు మౌనికారెడ్డిని వివాహమాడిన మంచు మనోజ్ మాత్రం కూటమికి బహిరంగంగానే మద్దతు పలికారు. మంచు ఫ్యామిలీలో ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. ఇప్పటికే రకరకాల సమస్యలతో సతమతమవుతున్న మోహన్ బాబు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సరికొత్తగా రిలీజ్ చేసిన పొలిటికల్ పోస్టర్లు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయిఇటు కాలేజీ కార్యకలాపాలతో పాటు కన్నప్ప లాంటి భారీ బడ్జెట్ సినిమా రిలీజ్ కి సిద్ధమవుతున్న సమయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే తన పాత మిత్రుడు సీఎం చంద్రబాబు నాయుడ్ని ఆలింగనం చేసుకోవడానికి మోహన్‌బాబు పోస్టర్లు రిలీజ్ చేశారన్న టాక్ జోరుగా సాగుతోంది ? దాంతో వైసీపీతో ఇక తనకు సంబంధం లేదని ఆయన డైరెక్ట్‌గానే మెసేజ్ ఇచ్చారని అంటున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా పొలిటీషియన్లు ? నేరుగా టీడీపీలోకి చేరలేకపోయినా, ఫోటోలు, ఫ్లెక్సీల ద్వారా తాను టిడిపికి దగ్గరయ్యాను అనే సందేశాన్ని ఇవ్వడమే ఆయన ఉద్దేశమని చెప్తున్నారు మోహన్‌బాబు సన్నిహితులు.అయితే ఈ పోస్టర్లపై టీడీపీ నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఆయన పరిస్థితి బాగాలేదు కాబట్టే మళ్లీ చంద్రబాబుతో ఉన్న ఫోటోలను పెట్టుకున్నారని.. అయితే గతంలో ఆయన గతంలో చంద్రబాబు విషయంలో ఎలా వ్యవహరించారో, ఎంత పరుషంగా మాట్లాడారో మర్చిపోకూడదని సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు పోస్టులు పెడుతున్నారు. మరి చూడాలి పాత మిత్రుడి ఫ్లెక్సీల ఆహ్వానాన్ని టీడీపీ అధినేత ఎలా స్వీకరిస్తారో?

# ఆ బిజెపి ఎమ్మెల్యేకు ఏమైంది.. ఢిల్లీ పెద్దల ఆరా

**విశాఖపట్టణం, జనవరి 23, పెన్ పవర్:** ఏపీలో బిజెపి బలంగా ఉన్న ప్రాంతం విశాఖ. అక్కడ ఉత్తరాది రాష్ట్రాల వారు ఎక్కువగా ఉంటారు. కేంద్ర సంస్థలు అక్కడ ఎక్కువగా ఉండడంతో ఉత్తరాది వారు వచ్చి పని చేస్తుంటారు. అదే సమయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉత్తరాంధ్రను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉంది. మొన్నటికి మొన్న ప్రధాని మోదీ వచ్చి రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇంత చేస్తున్నా దానిని ప్రచారం చేయడంలో బిజెపి నేతలు విఫలమవుతున్నారన్న విమర్శ ఉంది. అయితే ప్రచారం చేయడం లేదు సరి కదా.. అడ్డగోలుగా మాట్లాడి అడ్డంగా బుక్ అవుతున్నారు బిజెపి నేతలు. అసలే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్యాకేజీ విషయంలో విశాఖ స్టీల్ కార్మికులు పెద్దగా సంతృప్తి గా లేరు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. కానీ విశాఖకు చెందిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్మికులను ఉద్దేశించి మీకు దురాశ ఎక్కువ? కేంద్రం మంజూరు చేసిన ప్యాకేజీ నచ్చకుంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోండి అంటూ కామెంట్స్ చేయడంతో.. కార్మికులు మరింత ఆగ్రహానికి గురయ్యారు. అక్కడే ఉన్న కూటమి నేతలు సైతం ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.ఇప్పుడు విష్ణుకుమార్ రాజు కామెంట్స్ విపక్షాలకు అస్త్రంగా మారాయి. ముఖ్యంగా వైసిపి నేరుగా విమర్శలు ఎక్కిపెడుతోంది. విష్ణు కుమార్ రాజు వ్యవహార శైలి వైసిపి పై అభ్యంతరకరంగా ఉంటుంది. ఈయనకు తెలుగుదేశం భావజాలం ఎక్కువ. గతంలో టిడిపి తో బిజెపి విభేదించిన సమయంలో సైతం.. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మాట్లాడేవారు. అయితే పొత్తు కుదరడంతో.. చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో విశాఖ ఉత్తర నియోజకవర్గ టికెట్ ను పొందగలిగారు. ఎమ్మెల్యే కావడంతో చంద్రబాబు తప్పకుండా తనకు మంత్రి పదవి ఇస్తారని భావించారు. ఇవ్వక పోయేసరికి కాస్త మనస్థాపానికి గురయ్యారు. అయితే ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా మాట్లాడుతూ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. విశాఖ ఘటనకు సంబంధించి స్టీల్ కార్మికులపై ఆయన చేసిన కామెంట్స్ ఢిల్లీ వరకు చేరినట్లు సమాచారం.మరోవైపు బిజెపి ఏపీ అధ్యక్ష స్థానాన్ని ఆశిస్తున్నారు విష్ణు కుమార్ రాజు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కానీ ఆయన చాలా విషయాల్లో బ్లాస్ట్ అవుతున్నారు. వైసిపి పై విమర్శల వరకు ఓకే. కానీ ఇప్పుడు వ్యవస్థల విషయంలో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు బిజెపి వైఖరి పై ఆగ్రహంగా ఉన్నారు. విశాఖలో రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సరికొత్త ప్రాజెక్టులు, ఆపై విశాఖ స్టీల్ కు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. దానిని సానుకూలంగా తీసుకొని ప్రజల మధ్యకు వెళ్లాలి తప్ప.. ఇలా ఓపెన్ కామెంట్స్ చేయడం, సవాల్ చేయడం విష్ణుకుమార్ రాజుకు తగదు. దీనిపై హై కమాండ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని ఆరా తీసినట్లు తెలుస్తోంది.విష్ణు కుమార్ రాజు ప్రస్తుతం బిజెపి శాసనసభ పక్ష నేతగా ఉన్నారు. వాస్తవానికి బిజెపిలో అత్యంత సీనియర్ కూడా ఆయన. 2014లో పొత్తులో భాగంగా విశాఖ నుంచి గెలిచారు విష్ణు కుమార్ రాజు. శాసనసభలో చంద్రబాబు పట్ల అత్యంత విధేయతగా ఉండేవారు. టిడిపికి అనుకూలమైన ప్రకటనలు చేసేవారు. 2019లో టిడిపిని బిజెపి విభేదించినా.. విష్ణు కుమార్ రాజు మాత్రం టిడిపి పై ఎటువంటి విమర్శలు చేసేవారు కాదు. పైగా అదేపనిగా వైసీపీని టార్గెట్ చేసేవారు. జగన్ పై వ్యక్తిగత విమర్శలు చేసేవారు. అయితే ఏది ఎలాగున్నా విష్ణు కుమార్ రాజు ఆశించినట్టుగా టిడిపి బిజెపి మధ్య పొత్తు కుదిరింది. రాజుగారు ఆశించినట్టే చంద్రబాబు సీఎం అయ్యారు. అయితే తన మంత్రి కోరిక మాత్రం తీరలేదు. పోనీ ఏపీ బీజేపీ చీఫ్ అవుతాం అనుకుంటున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండడం ఆయనకే మైనస్.

# అమరావతి నిర్మాణం పై కూటమి ఫోకస్

**విజయవాడ, జనవరి 23, పెన్ పవర్:** అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిధుల విడుదలకు ముందుకు వచ్చింది. బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు తోపాటు ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులు అందించేందుకు నిర్ణయించింది. తొలి విడతగా మూడు వేల కోట్లు విడుదలకు ప్రపంచ బ్యాంకు అంగీకరిస్తూ లేఖ రాసింది. మరి కొద్ది రోజుల్లో పనుల ప్రారంభానికి అన్ని రకాల కసరత్తు చేస్తోంది కూటమి ప్రభుత్వం. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హడ్కో ఇవాళ అమరావతి రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( హడ్కో) ఈరోజు ముంబైలో సమావేశం అయింది. సంబంధిత బోర్డు సమావేశంలో అమరావతికి 11 వేల కోట్ల రూపాయల రుణం మంజూరు చేయాలని డిసైడ్ అయ్యింది. సంప్రదింపులు తర్వాత హడ్కో రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి నారాయణ ప్రకటించారు.

అమరావతి రాజధాని నిర్మాణం ఎక్కడ నిలిచిపోయిందో.. అక్కడి నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంకోవైపు భారీగా నిధులు సమకూరుతున్నాయి. ప్రపంచ బ్యాంకుతో పాటు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ గ్యారంటీతో 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశాయి. రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయి. ప్రపంచ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. మిగతా ఆర్థిక సంస్థలు సైతం సాయం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి.గత అనుభవాల దృష్ట్యా.. వీలైనంత త్వరగా అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం రోడ్డు, రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. అమరావతి తో అనుసంధానిస్తూ కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులతో



పాటు.. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను సైతం పూర్తి చేయాలని నిర్ణయించింది. ఏకకాలంలో పనులు పూర్తి చేయడం ద్వారా వీలైనంత త్వరగా అమరావతి రాజధాని ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది.ప్రైవేటు సంస్థలు సైతం అమరావతిలోప్రైవేటు సంస్థల ఏర్పాటు సైతం చురుగ్గా చేపట్టాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. గతంలో చాలా సంస్థలు తమ కార్యకలాపాలను మొదలు పెట్టేందుకు సిద్ధపడ్డాయి. కానీ అప్పట్లో వైసీపీ సర్కార్ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడంతో వెనక్కి తగ్గాయి. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని నిర్మాణ పనులకు అడుగులు పడుతున్నాయి. దీంతో సదరు సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నాయి. మొత్తానికైతే అమరావతి రాజధానికి ఒక మహర్దశ వచ్చినట్టే.

**అమరావతి మినహా.. రిజిస్ట్రేషన్లు పెంపు**

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రోత్ సెంటర్ల ఆధారంగా 0-20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ..ఫిబ్రవరి నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని చెప్పారు. అమరావతి ప్రాంతంలో భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై మినహాయింపు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ బుక్ విలువ మధ్య ఎక్కువ తేడా ఉందని ప్రభుత్వం గుర్తించింది. రిజిస్ట్రేషన్ బుక్ విలువ పెంచి రిజిస్ట్రేషన్ రేట్లు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సమాచారం. వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్, ఇతర అవసరాల కోసం అభివృద్ధి చేసేందుకు నిబంధనలు సులభతరం చేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుపై త్వరలో సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అధికారుల కసరత్తు పూర్తికాకపోతే ఛార్జీల పెంపు మరికొన్ని రోజులు ఆలస్యం అయ్యే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువలో వ్యత్యాసాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని సరిచేయాలని నిర్ణయించింది. ఇందులో మార్పుల కారణంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే చోట సగటున 0 శాతం నుంచి 20 శాతం వరకు పెంపుదల ఉంటుంది. పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గే అవకాశం కూడా ఉంది.

# గెలిచినా హవా వాళ్లదేనా

**విజయవాడ, జనవరి 23, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో గత ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించింది. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ ఆరు స్థానాల్లోనే గెలిచింది. మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన స్థానాలతో పాటు వైసీపీ, బీజేపీ ఓటమి పాలయిన శాసనసభ నియోజకవర్గాల్లో సహజంగా టీడీపీ ఇన్ ఛార్జులదే పై చేయి అయింది. ఎందుకంటే టీడీపీ యాభై వసంతాలు నిండిన పార్టీ. దానికి అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలతో పాటు క్యాడర్ కూడా ఉంది. జనసేన ఆవిర్భవించి పదేళ్లయినా అది క్షేత్ర స్థాయిలో బలోపేతం కాలేదు.జనసేనకు సామాజికవర్గం, అభిమానులు మాత్రమే ఓటు బ్యాంకు. అంతే తప్ప అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలు లేరు. దాదాపు వందకు పైగా నియోజకవర్గాల్లో జనసేన నేతలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నేటికీ ఉంది. అయితే కూటమిగా మూడు పార్టీలు కలసి పోటీ చేయడం, జగన్ ను ఓడించడానికి అందరూ కలసి సమిష్టిగా ఒకరినొకరు సహకరించుకోవడంతో ఇంతటి అద్భుతమైన విజయం సాధించిందన్న అంశంలో ఎవరికీ వేరే ఆలోచన లేదు. అయితే ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ మాత్రం ఇప్పుడు ఇబ్బందులు పడుతుంది. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మిత్రపక్షమైన జనసేన నేతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు చాలా చోట్ల నుంచి వినిపిస్తున్నాయి. ఒశ్రీబనీ ఖీవజీట - మూడో రోజు చంద్రబాబు దావోస్ లో పర్యటన టీడీపీ ఎమ్మెల్యేలు తప్పు కాకున్నా... అది టీడీపీ ఎమ్మెల్యేల తప్పు కాదు. ఎవరైనా తమ పార్టీ నేతలకు, తమ పార్టీకి చెందిన వారికే ఎందులోనైనా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తారు. ఇతర పార్టీల నేతలకు వారు మిత్రపక్షమైనా ప్రయోజనాలు చేకూరిస్తే భవిష్యత్ లో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. అందుకే టీడీపీ ఎమ్మెల్యేల వైఖరిని కూడా తప్పుపట్టడానికి లేదు. వాళ్లు తమ వారికే న్యాయం చేయాలనుకుంటారు. పదవుల్లోనైనా, కాంట్రాక్టు పనులనైనా వారికే అప్పగించేందుకు సిద్ధమవుతారు. ఇది జనసేన స్థానిక నేతలకు మింగుడు పడటం లేదు. తూర్పు గోదావరి జిల్లాలోనే ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి. దీంతో జనసేన స్థానిక నాయకులు తమకు న్యాయం చేయడం లేదని అధినాయకత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదుజాగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో తనకు ప్రాధాన్యత ఇవ్వలేదంటూ జనసేన నేత సంతోష్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ఇందుకు ఉదాహరణ. ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్నారు. జనసేన ప్రాధాన్యత ను తగ్గిస్తున్నారంటూ ఎంఎల్ఏ ముందు ఆత్మహత్య యత్నం చేసిన జనసేన నాయకుడు సంతోష్పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి కొనసాగిస్తున్నారు. టిడిపి నాయకుల దురుసు వైఖరిని ప్రశ్నించిన పట్టించుకోకపోవడంతోనే ఆత్మహత్య యత్నానికి సంతోష్ పాల్పడ్డారని స్థానిక జనసేన నేతలు తెలిపారు. ఇలా అనేక నియోజకవర్గాల్లో పరిస్థితులు ఉన్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదన్న వార్తలు అనేకం వస్తున్నాయి. అందుకే పవన్ ఫీల్డ్ లెవెల్ లో ఫోకస్ చేయకపోతే ఉన్న పార్టీ క్యాడర్ చేజారి పోయే పరిస్థితులు నెలకొన్నాయి

# తొక్కిసలాటపై విచారణ కమిటీ



**తిరుపతి, జనవరి 23, పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయ విచారణకు ఆదేశించింది. తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం 10 రోజులపాటు కల్పించారు. ఈనెల 10 నుంచి 19 వరకు భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం గుండా దర్శించుకున్నారు. అయితే ఈ దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీ ప్రక్రియ ఈనెల 9న తిరుపతిలో ప్రారంభించారు. చాలా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓ కేంద్రం వద్ద తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. అందుకే ప్రభుత్వం సీరియస్ చర్యలకు ఉపక్రమించింది. కొంతమంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. మరికొందరిపై బదిలీ వేటు వేసింది. త్వరలో ఈవో తో పాటు అడిషనల్ ఈవో పై చర్యలు ఉంటాయని ప్రచారం నడిచింది. అయితే సరిగ్గా ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ సత్యనారాయణ మూర్తి నేతృత్వంలో న్యాయవిచారణ జరిపించాలని నిర్ణయించింది. ఆరు నెలల లోగా ఈ ఘటనపై న్యాయవిచ్చారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.ఈ ఘటనలో చనిపోయిన వారికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేసింది. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి ఐదు లక్షలు, గాయాలైన వారికి రెండు లక్షలు చొప్పున పరిహారం అందించారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కూడా ఇచ్చారు. ఆయా కుటుంబాల్లో చదువుకోవాల్సిన పిల్లల బాధ్యతను టీటీడీ తీసుకుంది. అయితే ఈ ఘటన విషయంలో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో.. న్యాయ విచారణకు ఆదేశించింది రాష్ట్ర ప్రభుత్వం.గత రెండు వారాలుగా తిరుపతితొక్కిసలాట ఘటనకు సంబంధించి వివాదం కొనసాగింది. ప్రభుత్వంతో పాటు టీటీడీపై విమర్శలు చేసింది వైసిపి. ఇందులో టిటిడి బాధ్యతరాహిత్యం ఉందని స్పష్టమైంది. అయితే ఈ విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కువగా స్పందించారు. టీటీడీ ట్రస్ట్ బోర్డు తప్పకుండా క్షమాపణలు చెప్పాల్సిందేనని తేల్చి చెప్పారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో అంతా క్షమాపణలు చెప్పాలని కోరారు. స్వయంగా మృతుల కుటుంబాలను పరామర్శించి పరిహారం చెక్కులు అందించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రెండు బృందాలు మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి చెక్కులు పంపిణీ చేశాయి. అయితే ఈ వివాదం ఇప్పుడిప్పుడే సద్దుమణిగింది. అయినా సరే న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడం విశేషం.జస్టిస్ సత్యనారాయణమూర్తి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి. ఆయన నేతృత్వంలో ఈ తొక్కిసలాట ఘటనకు సంబంధించి విచారణ జరగనుంది. జూలై నాటికి నివేదిక అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే మరోవైపు టీటీడీ విషయంలో కఠిన చర్యలకు దిగేందుకు ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సమూల ప్రక్షాళనకు.. టీటీడీలో సమన్వయానికి సైతం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ముఖ్యంగా మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# హ్యాట్రిక్ విజయాలు.. శ్రీలంకను చిత్తు చేసిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈ టోర్నీలో మనోళ్లు వరుసగా మూడో విజయం సాధించారు. తొలుత కరేబియన్ జట్టును.. తరువాత ఆతిథ్య మలేషియాను మట్టి కురిపించిన భారత మహిళలు.. గురువారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకను చిత్తు చేశారు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (49బీ 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకుంది. కెప్టెన్ నికి ప్రసాద్(11), మిథిలా వినోద్(16), జోషిత(14) పరుగులు చేశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన లంకేయులు 58 పరుగులకే పరిమితమయ్యారు. లంక బ్యాటర్లలో రష్మిక సెవ్వండి (15) ఒక్కరే రెండెంకెల స్కోర్ చేయగలిగారు. భారత జట్టుకు ఇది వరుసగా మూడో విజయం. లీగ్ దశలో ఇంకో రెండు మ్యాచ్‌లు మిగిలిఉన్నాయి. జనవరి 26న బంగ్లాదేశ్‌తో, జనవరి 28 న స్కాట్లాండ్ జట్లతో తలపడాల్సి ఉంది.

# రంజీ మ్యాచ్ లో కూడా నిరాశ పరిచిన రోహిత్ శర్మ

- పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్న స్టార్ బ్యాట్స్ మన్ రోహిత్
- రంజీట్రోఫీలో జమ్ముకశ్మీర్ తో జరిగిన మ్యాచ్ లోనూ విఫలం
- 19 బంతుల్లో 3 పరుగులు చేసి ఔటైన హిట్ మ్యాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవలి కాలంలో ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. రంజీట్రోఫీలో ముంబై తరపున ఆడుతున్న రోహిత్... ఈ మ్యాచ్ లో కూడా తీవ్రంగా నిరాశపరిచాడు. జమ్ముకశ్మీర్ తో జరుగుతున్న మ్యాచ్ లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ ప్రారంభం నుంచే తడబడ్డాడు. జమ్ముకశ్మీర్ బౌలర్లను ఎదుర్కోవడానికి ఇబ్బంది పడ్డాడు. 19 బంతులను ఎదుర్కొన్న రోహిత్ కేవలం 3 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. మరో స్టార్ బ్యాట్స్ మన్ జైశ్వాల్ కూడా కేవలం 4 పరుగులకే పెవిలియన్ చేరాడు. రెడ్ బాల్ ఫార్మాట్ లో రోహిత్ చాలా ఇబ్బంది పడుతున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్ లో మొత్తం 5 ఇన్నింగ్స్ లలో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. అంతకుముందు ఇండియాలో న్యూజిలాండ్ తో జరిగిన సిరీస్ లోనూ రోహిత్ విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో రోహిత్ పై విమర్శలు ఎక్కువయ్యాయి.

# గాయంతో విలవిల్లాడిన రూ. 23 కోట్ల ప్లేయర్.. ఐపీఎల్ ఆడేది అనుమానమే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ జాక్ పాట్ కొట్టిన సంగతి తెలిసిందే. అతన్ని కోల్ కతా నైట్ రైడర్స్ ఏకంగా రూ.23.75 కోట్ల భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసింది. అయ్యర్ గత నాలుగు ఐపీఎల్ సీజన్లలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో కీలక పాత్ర పోషించాడు. 2021లో జట్టు ఫైనల్‌కు చేరుకోవడంలోనూ.. 2024 సీజన్‌లో ఆ జట్టు ట్రోఫీ ముద్దాడడంలోనూ తనవంతు సహకారం అందించాడు. ఐపీఎల్ 2025 కోసం వెంకటేష్ అయ్యర్ పై కేకేఆర్ భారీ అంచానాలు పెట్టుకుంది. ఆల్ రౌండర్ గా జట్టును ముందుకు నడపగలడని అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పనున్నారని సమాచారం. ఈ దశలో ఈ ఆల్ రౌండర్ కు దురదృష్టం వెక్కిరించింది. రంజీ ట్రోఫీలో భాగంగా కేరళతో జరుగుతున్న మ్యాచ్ లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు చీలమండ గాయం అతన్ని వేధించింది. యార్కర్ ఎదుర్కొనే సమయంలో అతనికి ఈ గాయం అయినట్టు తెలుస్తుంది. గ్రౌండ్ లోకి ఫిజియో వచ్చినప్పుడు నొప్పితో విలవిల్లాడాడు. దీంతో రిటైర్డ్ హర్ట్ గా మైదానం నంచి వెనుదిరిగాడు. అయ్యర్ గాయం తీవ్రమైనదిగా కనిపిస్తుంది. అయితే అయ్యర్ తిరిగి బ్యాటింగ్ రావడం సంతోషించే విషయం. మ్యాచ్ తర్వాత అతనికి స్కానింగ్ నిర్వహించాల్సి ఉంది. ఒకవేళ గాయం తీవ్రమైనదిగా తేలితే మరో రెండు నెలల్లో ప్రారంభం కాబోయే ఐపీఎల్ సీజన్ కు అయ్యర్ దూరం అయ్యే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ కు ముందు ఈ విషయం కోల్ కతా నైట్ రైడర్స్ యాజమాన్యాన్ని ఆందోళనకు గురి చేస్తుంది.

# విశ్వంభర ఆగమనం ఎప్పుడు..?



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు





శ్రీలీల అద్భుతమైన పోజులు

'భోళా శంకర్' డిజాస్టర్ గా మారిన తర్వాత మెగాస్టార్ చిరంజీవి మొదలుపెట్టిన సినిమా "విశ్వంభర". బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్ మూవీ తెరకెక్కుతోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈపాటికే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే సంక్రాంతికి రిలీజ్ చెయ్యాలనుకున్న ఈ చిత్రాన్ని, రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేసుకున్నారు. మేకర్స్ ఇంకా తదుపరి విడుదల తేదీని ప్రకటించలేదు. 'విశ్వంభర' సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి చెయ్యాల్సి ఉంది. సినిమాని సమ్మర్ సీజన్ లో థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కానీ దీనిపై టీమ్ సైడ్ నుండి ఇంకా ఎలాంటి అఫిషియల్ అప్‌డేట్ రాలేదు. మరోవైపు వేసవిలో మంచి డేట్స్ అన్నీ లాక్ అయిపోతున్నాయి. ఇప్పటికే పలు క్రేజీ పాన్ ఇండియా సినిమాలు, భారీ బడ్జెట్ చిత్రాలు కర్చీఫ్స్ వేశాయి. మార్చి మొదలుకొని మే నెలాఖరు వరకూ రిలీజ్ చార్ట్ ఫుల్ అయిపోయింది. ఉగాది, ఈద్ స్పెషల్ గా మార్చి నెలాఖరున అనేక చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. 'హరి హర వీర మల్లు', 'ది రాజా సాబ్', 'కుబేర', 'రాబిన్ హుడ్', 'మ్యాడ్ స్క్వేర్', 'ఘాటి', 'మిరాయ్', 'జాక్', 'కన్నప్ప', 'హిట్ 3', 'మాస్ జాతర' ,%ఎఐ% 12 లాంటి సినిమాలు సమ్మర్ సీజన్ లో రిలీజ్ కాబోతున్నాయి. లూసిఫర్, థగ్ లైఫ్, రెట్రో, గుడ్ బ్యాడ్ అగ్లీ, ఇడ్లీ కడాయి వంటి మరికొన్ని డబ్బింగ్ సినిమాలు కూడా తెలుగులోకి రాబోతున్నాయి. వీటి మధ్యలో 'విశ్వంభర' ఎప్పుడు వస్తుందనేదే ఆసక్తికరంగా మారింది. 'విశ్వంభర' సినిమా డిజిటల్ హక్కుల కోసం మేకర్స్ భారీ ధరలను కోట్ చేస్తున్నారట. ఇటీవల కాలంలో అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్ వంటి ప్రముఖ ఓటీటీలు డిజిటల్ హక్కులను భారీ మొత్తాన్ని ఖర్చు చేయడానికి వెనకాడుతున్నాయి. ఇప్పుడు చిరంజీవి సినిమాకి కూడా నిర్మాతలు కోట్ చేసిన రేటు పెట్టడానికి సిద్ధంగా లేరని అంటున్నారు. సమ్మర్ లో ఇప్పటికే ఓటీటీ రిలీజ్ స్లాట్స్ బుక్ అయిపోవడంతో, విశ్వంభర సినిమాని సమ్మర్ లో రిలీజ్ చేయడం సాధ్యమేనా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com